జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్యూజికేషన్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 23 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 253 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# పసుపు దండు ప్రక్షాళన

## తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన

- మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు.
- గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం.
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం

**కడప**

తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన మొదల కానుంది. మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు. గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి నుంచి పార్టీలో ఉన్నవారితో పాటుగా సీనియర్ నేతలను కూడా పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రమే పరిమితం చేయనున్నారని తెలిసింది. పాదయాత్ర సందర్భంగా ... నారా లోకేశ్ 2024 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి యువనేతలే కీలకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జనసమీకరణ దగ్గర నుంచి పాదయాత్ర తమ నియోజకవర్గంలోకి వచ్చినప్పుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కొందరు యువనేతలు మాత్రమే పర్యవేక్షించారు. లోకేశ్ టీంతో టచ్ లో ఉండి తమ నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు సభలు, సమావేశాలు, వివిధ వర్గాలతో చర్చలు వంటివి సక్సెస్ చేయడంలో - మిగతా3లో



## మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?

- ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే
- ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి
- వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి.

# అన్ని రంగాల్లో విఫలమైన చంద్రబాబు

- చంద్రబాబు సర్కార్' అరాచకాల చిట్టా విప్పిన వైఎస్ జగన్
- “రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక జరిగిన హత్యలు 390.
- ప్రశ్నించే గొంతులు నొక్కుతూ, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు



**తాడేపల్లి**

ఏడాది పాలనలో అన్ని రంగాల్లో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం ఎప్పటికప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, ప్రశ్నించే గొంతులు నొక్కుతూ, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కూటమి ప్రభుత్వ అనైతిక పర్వాన్ని నిలదీశారు. “రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక జరిగిన హత్యలు 390. హత్యలు, హత్యాయత్నాలు, దాడులకు గురైన వైఎస్సార్‌సీపీ, నాయకులు, కార్యకర్తలు 766 మంది. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు 2,466. జైలుకు వెళ్లిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు 500 మంది. అక్రమ కేసులు నమోదైన సోషల్ మీడియా యాక్టివిస్టులు 440 మంది. ..కేసులు నమోదై జైలుకు వెళ్లిన సోషల్ మీడియా యాక్టివిస్టులు 79 మంది. - మిగతా3లో



## ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్

- పాకిస్తాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్
- ఉగ్రదాదులకు పాల్పడుతున్న పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది
- ఆ దేశ సైన్యం, ఆర్థిక వ్యవస్థ భరించాల్సి వస్తుంది
- పాక్ ఉగ్రవాదం ఎగుమతిని కొనసాగిస్తే, ఆ దేశం ఒక్క రూపాయి కోసం కూడా తడబడే పరిస్థితి వస్తుంది



## అణచివేతకు గురైన చోటే పోరాడాలి

- విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని
- జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయి
- విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదు

మంత్రి నాదెండ్ల మనోహర్

- దరఖాస్తు స్వీకరించిన 21 రోజుల్లో దాన్ని పరిష్కరిస్తాం
- రేషన్‌కార్డుకు ఎవరు దరఖాస్తు చేసినా స్వీకరించాలి
- ఏమైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి



**విజయవాడ**

రేషన్‌కార్డు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దరఖాస్తు స్వీకరించిన 21 రోజుల్లో దాన్ని పరిష్కరిస్తామని తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరమంటూ జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యారేజ్ సర్టిఫికెట్, పెళ్లికార్డు, పెళ్లి ఫొటో అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయొద్దని చెప్పారు. రేషన్‌కార్డుకు ఎవరు దరఖాస్తు చేసినా స్వీకరించాలన్నారు. ఏమైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి మనోహర్ సూచించారు. - మిగతా3లో

## సంపాదకీయం

# దేశద్రోహుల భరతం పట్టాలి

జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో, చక్కటి ఉచ్చారణతో, మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తిసామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్‌గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లోపడింది. ఆమె పాకిస్తానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతోపాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయటపడినట్లు తెలుస్తోంది. మనదేశంలో బతుకుతూ తన ట్రావెలర్ యూట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకొని, వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్‌ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమెపై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతున్నది.ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచరించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్‌కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు. ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు సంపాదించుకోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రుదేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా, పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హొటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపారు. ఆమె తెగువతనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులుకాని, వ్యక్తుల పరిచయాలు కాని లేనని పాక్ రహస్య గూఢవార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపినట్లు తెలిసింది. పాకిస్తానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది. ఆ దిశగా పరిశోధన సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు, యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం మునుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్తాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్తాన్‌ను అదే పనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు, విందులు, వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట. అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహవాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్‌లో కూడా ఆమె యూట్యూబర్‌గా పర్యటించినట్లు కొందరు ప్రముఖులతో పరిచ యాలు పెంచుకున్నట్లు వెల్లడైంది. దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్తాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు, యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతున్నది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.

## తక్కువ ప్రమాదకరమైన

# సరీసృపాలు తాబేళ్లు



ప్రతి సంవత్సరం మే 23న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ తాబేలు దినోత్సవం నిర్వహించ బడుతుంది. తాబేళ్ళ మనుగడపై మానవ దృష్టి సారించడానికి, వాటిని సంరక్షించేలా ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1990 లో స్థాపించబడిన లాభాపేక్షలేని సంస్థ అయిన అమెరికన్ తాబేలు రెస్క్యూ ప్రపంచ తాబేలు దినోత్సవ వేడుకలకు స్పాన్సర్ చేస్తుంది. “తాబేళ్లను కాపాడుదాం...ప్రపంచ తాబేలు దినోత్సవ అవగాహనను ప్రపంచమంతా పంచుకుందాం” నినాదంతో కార్యక్రమాలను చేపడుతుంది. ప్రపంచంలోని పురాతన జీవుల పట్ల జ్ఞానాన్ని పెంచడానికి, ఉన్న జాతులను. కాపాడడానికి ప్రపంచ తాబేలు దినోత్సవం ప్రారంభించ బడింది. తాబేళ్లు పెంపుడు జంతువులుగా కాకుండా వన్యప్రాణులు అనే భావనను వ్యాప్తి చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా తాబేళ్ల పట్ల కారుణ్యం, తాబేళ్ళలో అక్రమ వ్యాపారాన్ని నిలువరించడం...అంతిమ లక్ష్యంగా తాబేలు దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. మొట్టమొదటి తాబేళ్లు 300 మిలియన్ సంవత్సరాల క్రితం బల్లులు, పాముల కన్నా మొసళ్ళు, పక్షులకు దగ్గరి సంబంధం ఉన్న సరీసృపాల సమూహం నుండి విడిపోయి పరిణామం చెందినట్లు చెపుతారు. అప్పటి నుండి అనేక తాబేలు జాతులు మనుగడ సాగించాయి. అయితే ఆహార పరిశ్రమ, నివాస విధ్వంసం, గ్లోబల్ వార్మింగ్ మరియు క్రూరమైన పెంపుడు జంతువుల వ్యాపారం ఫలితంగా వేగంగా కనుమరుగు అవుతున్నాయి. తాబేలు లేదా కూర్మము మహా విష్ణువు యొక్క అవతారంగా పురాణాలు పేర్కొన్నాయి. ఇవి దృఢమైన పైకప్పుగల ప్రాచీన సరీసృపాలు. ఇవి ట్రయాసిక్ యుగం నుంచి ఎలాంటి మార్పులు లేకుండా జీవించి ఉన్న జీవులు. వీటిని అతి ఎక్కువ జీవిత కాలాన్ని కలిగియున్న జీవులుగా భావిస్తారు. తాబేలు గుడ్లలో విటమిన్లు, ఖనిజాలు, పచ్చసొనలో చర్మం అందానికి కారణ మైన విటమిన్ ఇ మరియు దృష్టికి అవసరమైన విటమిన్ ఎ ఉన్నాయి. ఈ ఆహారంలో విటమిన్ డి పెద్దలలో బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుడ్లలో బి విటమిన్లు ఉన్నాయి, ఇవి మొత్తం శరీర కార్యకలాపాలపై, ప్రధానంగా నాడీ వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ఈ ఉత్పత్తి హృదయనాళ వ్యవస్థ కార్యకలాపాలను సాధారణీక రించే, జుట్టు, గోర్లు, దంతాలను మెరుగు పరిచే ఇతర ప్రయోజన కరమైన పదార్థాలను కలిగి ఉంటుంది. ఖనిజాల విషయాని కొస్తే, తాబేలు గుడ్లలో ఇనుము ఉంటుంది, ఇది రక్తం ఏర్పడటాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ ఆహారంలో మెగ్నీషియం కూడా ఉంది, ఇది గుండె కండరాల చర్యను మెరుగు పరుస్తుంది. కాల్షియం ఉండటం వల్ల ఎముక కణజాలం బలపడుతుంది. సాధారణ వాడకంతో, జీవక్రియ ప్రక్రియలు, జ్ఞాపకశక్తి, పనితీరు, మొత్తం జీవి యొక్క స్వరం మెరుగు పడతాయి. తాబేళ్ల గుడ్లలో లభించే ప్రోటీన్, కణాల పునరుద్ధరణను మెరుగు పరుస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రేడియేషన్ థెరపీ తర్వాత లేదా పెద్ద మొత్తంలో రేడియేషన్ తీసుకున్నపుడు తాబేలు ఆహారం అవసరమని చెపుతారు. రక్త ప్రసరణ, అలసట, మానసిక రుగ్మతల సమస్యల విషయంలో ఇవి వాడటం మంచిదం టారు. న్యూక్లియర్ పవర్ ప్లాంట్లలో ప్రమాదాల లిక్విడేషన్ ఫలితంగా, లేదా క్రమం తప్పకుండా సంబంధం ఉన్న రేడియేషన్ మోతాదును స్వీకరించే ఫలితంగా, రేడియేషన్ ఎక్స్‌పోజర్ పొందిన వ్యక్తులలో... రేడియేషన్ అనారోగ్యం పరిణామాలతో పోరాడటానికి గుడ్ల యొక్క నిర్దిష్ట కూర్పు సహాయ పడుతుంది. గుడ్డు పదార్థాల ప్రధాన చర్య రోగనిరోధక శక్తిని పెంచడం, ఎముక మజ్జ యొక్క పనిని ఉత్తేజ పరచడం, ఇది ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు కారణ మవుతుంది. పక్షి గుడ్ల కన్నా తాబేళ్ల గుడ్లలో పచ్చసొన ఎక్కువగా ఉంటుంది. ఒక తాబేలు గుడ్డులో 10 గ్రా ప్రోటీన్, 12 గ్రా కొవ్వు, 0.8 గ్రా కార్బోహైడ్రేట్లు, 70 గ్రా నీరు, 1.5 గ్రా బూడిద ఉంటుంది. పచ్చసొనలో విటమిన్లు ఇ, గ్రూపులు బి, ఎ, డి ఉంటాయి. మలేషియా వంటకాల్లో, తాబేలు గుడ్లు సాంప్రదాయ జాతీయ వంటకం. అట్లాంటిక్ మహా సముద్రం ద్వీపాలలో, స్థానికులు వెదురు ఆకులతో చుట్టబడిన గుడ్లను తిని మంటల మీద కాల్చుకు తింటారు. కొన్ని తీరప్రాంత తెగలు తాబేలు గుడ్డు నూనెను కరిగించి, ఆ తరువాత, ఆహారం కోసం ఉపయోగిస్తాయి. క్యూబా, శ్రీలంక, మలేషియాలో తాబేలు గుడ్డు వంటకాలు జాతీయంగా ఉన్నాయి. నిప్పు మీద వెదురులో కాల్చిన గుడ్లు, ఆమ్లెట్‌లు, సూప్‌లు కాల్చిన వస్తువులను తయారు చేయడంలో తాబేళ్లను విరివిగా వాడతారు. ఆహారం లేకుండా మాత్రమే కాకుండా, తాబేళ్లు నీరు లేకుండా కూడా చాలా కాలం జీవించ గలవు. వివిధ జాతుల తాబేళ్ల ఆయుర్దాయం ఒకదాని కొకటి భిన్నంగా ఉంటుంది. మారియన్ అనే తాబేలు 152 సంవత్సరాల వయస్సు వరకు, కొన్ని జాతులు అనుకూలమైన పరిస్థితులలో, 200 మరియు 300 సంవత్సరాల వరకు జీవించ గలుగుతాయి. నేడు ప్రపంచ వ్యాప్తంగా 300 జాతుల తాబేళ్లు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. తాబేళ్లు మానవులకు అతి తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు. వీటిలో కొన్నింటిని ఇళ్లల్లో పెంచు కోవచ్చు. ఎంచుకున్న రకానికి సంరక్షణ, ఎలాంటి ఆహారం అవసరమో తెలుసుకొని, పోషించు కోవచ్చు.

## ఎవరెస్ట్‌ను అధిరోహించిన

# తొలి భారతీయ మహిళ



బచేంద్రి పాల్ అనే సాధారణ హిమాలయ గ్రామ యువతి, అసాధారణమైన లక్ష్యాన్ని గమ్యంగా చేసుకొని, దేశానికి గర్వకారణంగా నిలిచింది. మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళగా ఆమె చరిత్రలో నిలిచారు. ఆమె పర్వతారోహణ కేవలం ఒక భౌతిక ప్రయాణం కాదు, అది ఆమె సంకల్పానికి, ధైర్యానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఘనకథ. ఆమె జీవితం అనేకమంది యువతకు, ముఖ్యంగా యువతులకి, అసాధ్యమని కనిపించే కలలకూ రూపమివ్వాలనే సందేశాన్ని ఇస్తుంది. 1954 మే 24న ఉత్తరా ఖండ్ రాష్ట్రంలోని ఉత్తర కాశి జిల్లా నకురి అనే గ్రామంలో బచేంద్రి పాల్ జన్మించారు. ఆమె తండ్రి కిషన్ సింగ్ పాల్ ఒక చిన్న వ్యాపారి. తల్లి హన్స దేవి. ఐదుగురు పిల్లలలో బచేంద్రి మూడవది. బాల్యంలోనే ఆమెకు పర్వతాల పట్ల ప్రత్యేకమైన ఆకర్షణ ఉండేది. కొండల మీదకి ఎక్కడం, ప్రకృతిని అన్వేషించడం ఆమెకు చురుకైన అలవాటుగా మారి పోయింది. ఈ సాహస గుణమే ఆమెను ముందుకు నడిపించింది. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత డెహ్రాడూన్‌లోని డిఎవి కాలేజీలో ఎం.ఎ. పూర్తిచేశారు. ఆమెకు కేవలం చదువులో మాత్రమే కాదు, కరాటే, షూటింగ్ వంటి క్రీడల్లోనూ ప్రతిభ ఉంది. పర్వతారోహణలో ఆమెను అత్యుత్తమ శిక్షణ పొందేందుకు నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్, ఉత్తర కాశికి వెళ్లారు. అక్కడ ఆమెను అద్భుతమైన విద్యార్థిగా గుర్తించి పురస్కారాలు అందించారు. 1982లో గంగోత్రి × (21,900 అడుగులు) మరియు రుద్రగైరా (19,091 అడుగులు) శిఖరాలను అధిరోహించడం ద్వారా ఆమె తన సాహసాలకు నిజమైన ప్రారంభం ఇచ్చారు. ఈ విజయాలు ఆమెలో మరింత నమ్మకాన్ని పెంచాయి. 1984లో భారత ప్రభుత్వం “ఎవరెస్ట్ ‘84” అనే ప్రత్యేక పర్వతారోహణ దళాన్ని ఏర్పరచింది. మహిళలతో కూడిన ఈ బృందంలో బచేంద్రి పాల్ ఎంపికయ్యారు. అనేక వారాల పాటు జరిగిన శారీరక శిక్షణ, పరీక్షలు ఆమెకు సవాళ్లే అయినా, ఆమె సంకల్పాన్ని దిగమింగ లేక పోయాయి. చివరకు 1984 మే 23న %-% తన 30వ పుట్టినరోజు ముందు రోజు - బచేంద్రి పాల్ 29,032 అడుగుల ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి దేశానికి ఒక గర్వకారణమైన ఘనతను అందించారు. ఆమె ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళ మాత్రమే కాక, ప్రపంచంలో మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన ఐదవ మహిళగా కూడా గుర్తింపు పొందారు.ఈ యాత్ర అంత తేలికగా జరగలేదు. మంచు తుఫానులు, ఆకస్మిక వాతావరణ మార్పులు, కఠినమైన గాలులు ఆమెను పలుమార్లు వెనక్కి లాగినా, ఆమె లోపలి ధైర్యం, సంకల్పం ముందుకు నడిపించాయి. ఒకసారి శిఖరాన్ని చేరుకున్న తర్వాత, ఆమె కన్నీరు కార్చారు. అది గర్వ భరితమైన ఆనందానికి, దేశం కోసం చేసిన త్యాగానికి గుర్తుగా వెలిసిన కన్నీళ్లు. ఎవరెస్ట్ విజయంతో ఆమె జీవిత మార్గం పూర్తిగా మారింది. పర్వతారోహణ కేవలం ఆమె వ్యక్తిగత ప్రయాణంగా కాక, యువతకు స్ఫూర్తిగా మారే సాధనగా మారింది. టాటా స్టీల్ అడ్వెంచర్ ఫౌండేషన్ సంస్థకు ఆమె డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి, వేలాది మందికి శిక్షణ ఇచ్చారు. ఆమె ఆధ్వర్యంలో మహిళల ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమాలు, పర్వతారోహణ శిబిరాలు నిర్వహించ బడ్డాయి. 2008లో “మిషన్ గంగోత్రి” అనే ప్రచారం ద్వారా గంగోత్రి గ్లేసియర్ ప్రాంతంలో మహిళా సాధికారతపై అవగాహన కలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమెకు అనేక గౌరవాలు, పురస్కారాలు అందించింది. 1984లో పద్మశ్రీ, 1986లో అర్జున అవార్డు, 1994లో నేషనల్ అడ్వెంచర్ అవార్డు, 2019లో పద్మ భూషణ్ వంటి ప్రతిష్ఠాత్మక బహుమతులు ఆమె ఘనతను చాటిచెప్పాయి. అంతేకాదు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆమెకు “వీరతా పురస్కార్”, “సాహస రత్న అవార్డు” లభించాయి. ఆమె జీవితానుభవాలను “ఎవరెస్ట్ - మై జర్నీ టు ది టాప్” అనే పుస్తకంగా కూడా రచించారు. ప్రస్తుతం ఆమె ప్రారంభించిన “బచేంద్రి పాల్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ అకాడమీ” ద్వారా యువతకు శిక్షణనిచ్చేందుకు కృషి చేస్తున్నారు. బచేంద్రి పాల్ జీవితం ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా భారతీయ మహిళలకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆమె చూపించిన దారిలో నడవాలనే తపన అనేక మందిలో రగిలిపోతుంది. ఆమె చూపించిన అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం, జాతిని గర్వపడేలా చేసిన సేవలు - ఇవన్నీ కలిపి ఆమెను భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిపాయి. ఆమె నామం, ఆమె సాధన, ఆమె విజయగాథ - ఇవన్నీ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి.

## మాస్టర్ మైండ్ ను ఎలా పట్టుకున్నారంటే

# సిక్కోలు నుంచి జాతీయ స్థాయి వరకు

**శ్రీకాకుళం :** మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు చత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్ ఖాతాలో ధృవీకరించారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బ తగిలిన్లయింది. గత కొన్ని నెలలుగా మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భద్రతాదళాలతో పాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి నిర్వహించిన అనేక ఎన్ కౌంటర్లలో గత మూడు నెలల్లోనే మూడు వందల మంది వరకూ మావోయిస్టులు హతమయ్యారు. అగ్రనేతలు అందరూ వరసగా మృతి చెందడంతో మావోయిస్టులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. 2026 నాటికి మావోయిస్టులను సమూలంగా ఏరివేస్తామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. అందులో భాగంగానే ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మకాం వేసిన మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. మావోయిస్టులకు అన్ని రకాలుగా సాయం చేస్తున్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారి ఆనుపానులను పసిగట్టి ఆ ప్రాంతంలోకి వెళ్లి మరీ ఎన్ కౌంటర్ చేసేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా కూడా మావోయిస్టులను ఏరివేస్తున్నారు. గత మూడు నెలల్లో మావోయిస్టులు ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవడం అంటే పక్కా ప్లాన్ తో ప్రభుత్వం ముందుగానే సమాచారం అందుకుని అదను చూసి మాటు వేసి వారిపై దాడులకు దిగడంతో మావోయిస్టుల ఎటూ తప్పించుకోలేకపోతున్నారు. వేసవి కాలం కావడంతో నీటి సమస్య, వ్యాధుల సమస్యతో పట్టణ ప్రాంతాలకు, సమీపంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చే అవకాశముందని భావించిన భద్రతాదళాలు సమస్త సమాచారాన్ని సేకరించి వారిని అంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో భద్రతాదళాలు ఈ ఆపరేషన్ కొనసాగిస్తూ మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు. మావోయిస్టుల్లో మాస్టర్ మైండ్ గా పేరున్న నంబాల కేశవరావు కూడా ఈ ఎన్ కౌంటర్ లో



మరణించడంతో మావోయిస్టులు దాదాపు అంతమయిందన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. నంబాల శంకరరావు స్కెచ్ వేస్తే ఇక తిరుగుండదు. అనేక కేసుల్లో ఆయన సూత్రధారి. పాత్రధారి. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు కూడా ఉందంటే ఏ స్థాయి నేత అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2010 సంవత్సరంలో బస్తర్ లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిలోనూ నంబాల కేశవరావుదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 పార్టీకి సుప్రీం కమాండర్ గా బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావు పార్టీలో అంచెలంచెలంచెలుగా ఎదిగారు. గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో నంబాల కేశవరావు దిట్ట. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చేసిన నంబాల కేశవరావు ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుయ్యాడు. 1983 నుంచి ఆయన అదృశ్య జీవితం గడుపుతున్నాడు. ఇరవై మంది మావోల మృతి అనేక కేసుల్లో... 1955లో శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేటలో కేశవరావు జన్మించారు. 1970ల నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవరావు 1980లో ఒకసారి అరెస్ట్ అయిన నంబాల కేశవరావు 1987లో బస్తర్ అడవుల్లో కేశవరావు ఎల్టీటీఈ నుంచి శిక్షణ పొందారు. అంబుష్ టాక్టిక్స్, జిలెటిన్ హ్యాండ్లింగ్‌లో కేశవరావుకు శిక్షణ ఇచ్చారు. 1992లో పీపుల్స్ వార్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కేశవరావు 2018లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమును హతమార్చిన కేసులో కూడా నంబాల కేశవరావు స్కెచ్ వేశాడంటారు. చంద్రబాబు పై అలిపిరి లో దాడి కేసులోనూ ఆయన హస్తం ఉంది. నంబాల కేశవరావు మృతితో మావోయిస్టు ఉద్యమానికి భారీగా ఎదురుదెబ్బ తగిలింది.

మోడీ ప్రశంస

ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఆపరేషన్ మావోయిస్టు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్నప్రధాని మోదీ శాంతి భద్రతల కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో... కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఈరోజు ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంపడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మోదీ అన్నారు. మావోయిస్టుల అగ్రనేతలు కూడా మరణించడంతో మావోలకు ఇది ఎదురుదెబ్బగా మోదీ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోడీ పోస్టు చేశారు.

# పసుపు దండు ప్రక్షాళన...

-మొదటిపేజీ తరువాయి

యువ నేతలే కీలక భూమిక పోషించారు. లోకేశ్ తన పాదయాత్ర డెయిరీలో వారి పేర్లను కూడా నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే అందులో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కగా, మరికొందరికి పార్టీలో కీలక పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యువతతో పాటు సామాజికవర్గాలు, ప్రాంతాల వారీగా కూడా ఎంపిక చేసిన నేతలకు పదవులు ఇచ్చి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఉన్న వారికి సయితం ఈ సారి పార్టీలో కీలక పదవులు వరించనున్నాయని చెబుతున్నారు. లోకేశ్ టీం వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఈ కూర్పును చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీకి చెందిన అన్ని విభాగాలను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. పార్టీ అనుబంధ విభాగాలైన విద్యార్థి, యువజన, మహిళ వంటి వాటికి కూడా కొత్త వారిని నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియమించే కార్యవర్గం ఎన్నికల వరకూ కొనసాగుతుందని, వారి నుంచి ఫీల్డ్ లెవెల్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను నారా లోకేశ్ చేపట్టనున్నారని అంటున్నారు. పార్టీ మొత్తాన్ని లోకేశ్ చేతుల్లో ఉంచి తాను పాలనపరమైన విషయాలను చూసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. సీనియర్లను తొలగించడంతో పాటు కొత్తముఖాలకు చోటు కల్పించి పార్టీ పటిష్టతకు బాటలు వేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచనగా ఉంది.

# వైసీపీ నుంచి మరో ఎంపీ జంప్



**విజయవాడ :** వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారు ఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాథరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వనీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన మేడ రఘునాథరెడ్డి. 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు. మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధించిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహానాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

## కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

4.24 కోట్ల మందికి జూన్‌లో ఉచితంగా రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద ఉందని.. అందులో ఎక్కడా లోపం లేదన్నారు. ప్రభుత్వం సామాన్యుడికి అందుబాటులో ఉంటూ సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకెళ్తోందని చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రైస్‌కార్డు ఇస్తామని తెలిపారు. దీనికోసం క్షేత్రస్థాయిలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. వయసుతో సంబంధం లేకుండా కుటుంబసభ్యులు ఎవరైనా రేషన్‌కార్డులో యాడ్ చేసుకోవచ్చని తెలిపారు. తొలగింపునకు మాత్రం మరణించిన వారి పేర్లనే ప్రస్తుతానికి పరిగణనలోకి తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. కార్డులో 'హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ' మార్చేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. నమోదైన తప్పుడు వివరాలను సరిచేసేందుకు జాయింట్ కలెక్టర్ వరకు వెళ్లకుండా తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పించామని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## అన్ని రంగాల్లో విఫలమైన చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

దాడులకు గురైన జర్నలిస్టులు 11 మంది. జర్నలిస్టులపై అక్రమ కేసులు 63. మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు 198. ప్రజాసంఘాల నాయకులపై అక్రమ కేసులు 73. జైలుకు వెళ్లిన ప్రజాసంఘాల నాయకులు 2. జైళ్లకు వెళ్లిన జర్నలిస్టులు 8 మంది" అని మీడియాకు వివరించారు.

"టీడీపీ పాలనలో వేధింపులకు గురైన అధికారులు 199 మంది. వారిలో ఏఎస్పీలు 27, డీఎస్పీలు 42, సీఐలు 119 మంది. ఐపీఎస్‌లు డీజే ర్యాంకు అధికారి. పీఎస్ఆర్ అంజనేయులు, డీజే ర్యాంక్ దళిత అధికారి సునీల్ కుమార్, అడిషనల్ డీజీ ర్యాంకు అధికారి సంజయ్ ఐపీఎస్, సీనియర్ ఆఫీసర్, ఐజీ ర్యాంక్ కాంతిలాల్ రాణా, ఐజీ ర్యాంక్ ఆఫీసర్ విశాల్ గున్నీ, ఐజీ ర్యాంకు అధికారి రఘురామిరెడ్డి, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి ఐపీఎస్ లు, ఐపీఎస్ అధికారి పి.జాషువా, వేధింపులకు గురయ్యారు. మరో రిటైర్డ్ అధికారి విజయ్‌పాల్‌ను అక్రమంగా అరెస్టు చేశారు. పార్టీ ట్విట్టర్ హ్యాండిల్, నా వ్యక్తిగత ట్విట్టర్ హ్యాండిల్‌లో కూడా ఈ సమాచారాన్ని అప్ లోడ్ చేస్తాం" అని వైఎస్ జగన్ తెలిపారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం టీచర్ పోస్టులు

**విజయవాడ :** పాఠశాల విద్యా శాఖకు సంబంధించి 2,260 టీచర్ పోస్టుల కల్పనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. చి.ఖ.(అ) నెం. 132/2016 లో భారత సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులకు అనుగుణంగా 1136 ాఉబ, 1124 పాఠశాల సహాయకుల పోస్టులు మొత్తం 2,260 ఖాళీగా ఉన్న అదనపు పోస్టులుగా మార్చుతూ ఏప్రిల్ 15న పాఠశాల విద్యా శాఖ జారీ చేసిన ఉ.ా.ఓబ. నెం. 13 ను ధృవీకరించేందుకు చేసిన ప్రతిపాదనకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యావకాశాలను పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల కోసం 2,260 కొత్త పోస్టుల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మేధోపరమైన వైకల్యాలు, ప్రత్యేక అభ్యాస వైకల్యాలు వంటి పరిస్థితులు ఉన్న వ్యక్తులకు తగిన విద్యాపరమైన మద్దతును అందించడమే దీని లక్ష్యమని మంత్రి మండలి భావించింది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడంలో, విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని ప్రోత్సహించడంలో ఇది కీలకమైన దశ. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జిల్లా జడ్జి కేడర్లో రిజిస్ట్రార్ (జ్యుడీషియల్. ఎఎ), రిజిస్ట్రార్ (న్ఫ్రాస్ట్రక్చర్), ఎడిటర్, జాయింట్ రిజిస్ట్రార్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సెక్షన్ ఆఫీసర్లు, కోర్ట్ ఆఫీసర్లు, స్క్రూటినీ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయనున్నారువాటితో పాటు అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్/ట్రాన్స్‌లేటర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్, అప్పల్ డివిజన్ స్టెనో, అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, టైపిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కాపియర్ మెషిన్ ఆపరేటర్లు, సీనియర్ సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లు, ప్రాజెక్ట్ లీడర్/ప్రాజెక్ట్ హెడ్, మాడ్యూల్ లీడర్లు/ యూజర్ ఇంటర్ఫేస్(ఆఎ) వెబ్ డిజైనర్ల అదనపు పోస్టులకు అనుమతిని మంజూరు చేయాలని ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో రెండు నలభై ఐదు (245) పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## కొణతాల, మండలి మౌనమేలా...



విజయవాడ : జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. కానీ ఇందులో నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మినహాయించిఎవరూ పెద్దగా యాక్టివ్ గా లేరు. కూటమి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు గాని, విపక్షాలు చేస్తున్న ప్రచారంపై కానీ వీరు ఎవరూ స్పందించడం లేదు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ తో సమావేశమై వెళ్లిపోతున్నారు. అంతే తప్ప తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి కూడా వారు వివరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఏదైనా ఉంటే నాదెండ్లమనోహర్, కందుల దుర్గేశ్ మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు.. ఎన్నికల ముందే తెలుస్తుందా? సీనియర్ నేతగా... పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా లేనట్లే కనిపిస్తున్నారు. జనసేనకు చెందిన ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలల్లో సీనియర్ నేతలు కూడా ఉన్నారు. మండలి బుద్ధప్రసాద్ అందులో ఒకరు. 2024 ఎన్నికలకు ముందు చివరి క్షణంలో పార్టీలో చేరి జనసేన టిక్కెట్ ను మండలి బుద్ధప్రసాద్ తెచ్చుకోగలిగారు. అవనిగడ్డ జనసేనలో కొంత అప్పట్లో వ్యతిరేకత వ్యక్తమయినా పెద్దమనిషి కావడం, వివాదాలకు దూరంగా ఉండే మండలి బుద్ధ ప్రసాద్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేయడమే కాకుండా రాజకీయంగా అనుభవమున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. మిగిలిన వారు కొత్తగా ఎంపికయినా మండలి బుద్ధ ప్రసాద్ లాంటి వాళ్లు మౌనంగా ఎందుకుంటున్నారన్నది జనసైనికులను వేధిస్తున్న ప్రశ్న. ఇక మరో సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఈయన కూడా సీనియర్ నేత. మాజీ మంత్రిగా కాంగ్రెస్ లో పనిచేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న కొణతాల రామకృష్ణ తర్వాత వైసీపీలో చేరడం తర్వాత జగన్ తో విభేదాలు తలెత్తి బయటకు రావడం జరిగింది. దాదాపు కొన్నేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల రామకృష్ణకు అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంది. 2024 ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరారు. ఆ టిక్కెట్ ను నాగబాబుకు అనుకున్నా చివరి నిమిషంలో పవన్ కల్యాణ్ కొణతాలకు కేటాయించారు. గెలిచినా కొణతాలకు సీనియర్ కోటాలో మాత్రం మంత్రి పదవి దక్కలేదు. అయితే ఇప్పుడు మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ ఇద్దరూ మౌనంగా ఉండటమే పార్టీలో చర్చనీయాంశమైంది. అసలు వీళ్లిద్దరికీ ఏమైందన్న అభిప్రాయం జనసైనికుల్లో కలుగుతుంది. సీనియర్ నేతలు, అనుభవమున్న లీడర్లు అయినా పవన్ కల్యాణ్ కు అన్ని విషయాల్లో చేదోడు, వాదోడుగా ఉండాల్సిన సమయంలో ఎందుకు దూరం పాటిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. రాష్ట్ర స్థాయి నేతలు వారి నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. వారంతట వారే దూరమయ్యారా? లేక పవన్ కల్యాణ్ దూరం పెట్టారా? అన్న చర్చ కూడా పార్టీలో జరుగుతుంది. సబ్జెక్ట్ లపై కమాండ్ ఉన్న ఇద్దరు నేతలు కామ్ గా ఉండటం పార్టీకి మంచిది కాదని పలువురు జనసేన నాయకులే సూచిస్తున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటన్నది వారే చెప్పాల్సి ఉంది.

# దౌత్య యుద్ధం మొదలైంది




**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై బహిర్గతం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్ ఔట్‌రీచ్' పేరుతో దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ దౌత్యవేత్తలతో కూడిన అఖిలపక్ష బృందాలు మే 21న 33 దేశాలకు పర్యటనలు చేపట్టాయి. ఈ బృందాలు ఐక్యరాష్ట్ర సమితి (ఐరాస) భద్రతా మండలి సభ్య దేశాలతోపాటు భవిష్యత్తులో ఈ మండలిలో చేరే అవకాశం ఉన్న దేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ పర్యటనల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని బహిర్గతం చేయడంతో పాటు, భారత్ దృఢమైన వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరించడం లక్ష్యంగా ఉంది.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ, పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు ఉన్నాయని భారత్ ఆరోపించింది. దీనికి ప్రతీకారంగా, భారత సైన్యం మే 7 నుంచి?10 వరకు 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టి, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని 9 ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, వందలాది డ్రోన్లు, 70 మందికి పైగా పాక్ సైనిక సిబ్బంది హతమయ్యారు. పాకిస్థాన్ ఎదురుదాడి ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది, పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని అంతర్జాతీయంగా బహిర్గతం చేసేందుకు భారత్ ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటించి, ఆయా దేశాల ప్రభుత్వాధినేతలు, పార్లమెంటేరియన్లు, మేధావులు, మరియు మీడియా ప్రతినిధులతో సమావేశమై భారత్ దృక్పథాన్ని వివరిస్తాయి. మే 21, 2025న ఈ పర్యటనలు ప్రారంభమయ్యాయి, ఇందులో రెండు బృందాలు జపాన్, యూఏఈకి బయల్దేరాయి.

సంజయ్ ఝా బృందం: జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని ఈ బృందం జపాన్, ఇండోనేసియా, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో పర్యటిస్తుంది. ఈ బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజితా సారంగి, బ్రిజ్లాల్, హేమాంగ్ జోషి, ప్రధాన్ బారువా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, మరియు మాజీ దౌత్యవేత్త మోహన్ కుమార్ ఉన్నారు. శ్రీకాంత్ శిందే బృందం: శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని ఈ బృందం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్, లెబీరియాలో పర్యటిస్తుంది. ఈ బృందం మే 21 రాత్రి 9 గంటలకు యూఏఈకి బయల్దేరనుంది.

### 33 దేశాల ఎంపిక..

ఈ 33 దేశాల ఎంపిక వెనుక ఒక వ్యూహాత్మక ఉద్దేశం ఉంది. బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దేశాలలో 15 ఐరాస భద్రతా మండలి సభ్య దేశాలు (5 శాశ్వత సభ్య దేశాలు: అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, 10 తాత్కాలిక సభ్య దేశాలు) ఉన్నాయి. మిగిలిన దేశాలు భవిష్యత్తులో భద్రతా మండలిలో చేరే అవకాశం ఉన్నవి లేదా అంతర్జాతీయ వేదికలపై భారత్ దృక్పథాన్ని సమర్థించే దేశాలు. విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం (మే 20, 2025) ఈ బృందాలతో సమావేశమై, ఈ దేశాల ఎంపిక వెనుక ఉన్న వ్యూహాత్మక కారణాలను వివరించారు. ఈ దేశాలు ఐరాసలో భారత్ దౌత్య ప్రభావాన్ని పెంచడంలో, పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

### దౌత్య యుద్ధం లక్ష్యాలు

ఈ అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలలో నిర్వహించే చర్చల ద్వారా కింది లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తాయి..

పాకిస్థాన్ ఉగ్రవాద సహకారం బహిర్గతం: పహల్గాం దాడి వంటి ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ అందిస్తున్న మద్దతును ఆధారాలతో సహా వివరించడం.

ఆపరేషన్ సిందూర్ యొక్క న్యాయబద్ధత: భారత్ యొక్క దాడులు దేశ రక్షణ మరియు ఉగ్రవాద నిర్మూలన కోసం చేపట్టిన చట్టబద్ధమైన చర్యలని స్పష్టం చేయడం.

అంతర్జాతీయ మద్దతు సమీకరణ: ఐరాస భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థలలో పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడానికి మద్దతు కూడగట్టడం.

భారత్ యొక్క శాంతి సందేశం: సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో భారత్ యొక్క నిబద్ధతను, శాంతి స్థాపనకు దాని సహకారాన్ని హైలైట్ చేయడం.

దౌత్య కార్యక్రమంలో సవాళ్లు..

ఈ దౌత్య యుద్ధం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. పాకిస్థాన్, చైనా వంటి దేశాల మద్దతుతో ఐరాసలో తమ దృక్పథాన్ని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అదనంగా, కొన్ని దేశాలు భారత్, పాకిస్థాన్ మధ్య తటస్థ వైఖరిని అవలంబించవచ్చు. ఇది భారత బృందాలకు అడ్డంకిగా మారవచ్చు. అయినప్పటికీ, వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులను ఈ బృందాలలో చేర్చడం ద్వారా, భారత్ ఈ కార్యక్రమానికి జాతీయ ఐక్యత యొక్క సందేశాన్ని జోడించింది, ఇది అంతర్జాతీయ సమాజంలో దాని వాదనలకు బలాన్ని చేకూర్చవచ్చు.

# మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?



**ఇంటర్నెట్‌డెస్క్:** మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణంతో ఇప్పుడా స్థానంలోకి ఎవరు రానున్నారనే అంశంపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే. ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం తిరుపతి మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు అధిపతిగా ఉన్నారు. ఇది పార్టీ సాయుధ విభాగం. ఇక వేణుగోపాలరావు పార్టీ సైద్ధాంతిక విభాగానికి చీఫ్‌గా పనిచేస్తున్నట్లు భావిస్తున్నారు. వీరిలో తిరుపతి దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాగా.. వేణుగోపాలరావు అగ్రకులానికి చెందినవారు. ఈ నేపథ్యంలో తిరుపతి పగ్గాలు చేపడితే.. దళితులతోపాటు.. ఆదివాసీల్లో పార్టీని బలంగా తీసుకెళ్లేందుకు వారికి అవకాశం లభిస్తుందని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనావేస్తున్నాయి. పార్టీకి గతంలో నాయకత్వం వహించిన మల్లోజుల కోటేశ్వరరావు, నంబాల కేశవరావుతో పోలిస్తే.. వీరిద్దరూ రెండో శ్రేణి నాయకులు. పాత తరం నాయకుల్లో చాలా మంది ఇప్పటికే చనిపోయారు. ప్రస్తుతం తిరుపతికి 62 ఏళ్లు కాగా.. వేణుగోపాలరావుకు 70 సంవత్సరాల వయస్సు. వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే. తిరుపతిది జగిత్యాల కాగా.. వేణుది పెద్దపల్లి. ఇకఈ నేపథ్యంలో మావోయిస్టులు సాయుధ విభాగం నాయకుడి వైపు మొగ్గుతారా.. లేదా సైద్ధాంతిక విభాగం నాయకత్వాన్ని ఆమోదిస్తారా అన్నది కీలకమని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. వీరిలో వేణుగోపాల్‌కు పార్టీలో సీనియర్ల మద్దతు ఉన్నట్లు భావిస్తున్నారు. ఎందుకంటే.. ఆయన పూర్వపు నాయకుడు మల్లోజుల కోటేశ్వరరావు సోదరుడు. ఇప్పటికీ పార్టీలో ఆయన్ను అతిపెద్ద నాయకుడిగా భావిస్తుంటారు. ఆ స్థానాన్ని వేణుగోపాల్ మాత్రమే భర్తీ చేయగలడని అంచనాలున్నాయి. ఇప్పటికే పార్టీలో ఉన్న పాతతరం నాయకులు ప్రభుత్వంతో చర్చల కోసం ఆయుధాలు వదిలి లొంగిపోవడానికి సిద్ధంగా లేరని అధికారులు చెబుతున్నారు. అబూజ్‌మడ్ అడవుల్లో బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు దళపతి నంబాల కేశవరావ్ అలియాస్ బస్వరాజ్ (70) మరణించారు. ఆయనతో పాటు మావోయిస్టు పత్రిక 'అవామ్-ఇ-జంగ్' ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు సజ్జ వెంకటనాగేశ్వరరావు ఎలియాస్ నవీన్ (61), మావోయిస్టు కంపెనీ కాయ్7 కమాండర్ టిప్పు కూడా ఉన్నారు.

# ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్

**బికనీర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో 22 నిమిషాల్లోనే ప్రతీకారం తీర్చుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రతీ ఉగ్రవాద దాడికి పాకిస్తాన్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ప్రధాన మోదీ హెచ్చరించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించిన అనంతరం పలానాలో జరిగిన ప్రజా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఉగ్రదాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని, అది ఆ దేశ సైన్యం, ఆర్థిక వ్యవస్థ భరించాల్సి వస్తుందన్నారు. పాక్ ఉగ్రవాదం ఎగుమతిని కొనసాగిస్తే, ఆ దేశం ఒక్క రూపాయి కోసం కూడా తడబడే పరిస్థితి వస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. భారతీయుల రక్తంతో ఆడితే పాకిస్తాన్ దానికి భారీ మొత్తంలో నష్టం చవిచూడాల్సి వస్తుందన్నారు.
ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, ఇకపై ఉగ్ర దాడి జరిగినట్లయితే, తక్షణమే దానికి కఠిన ప్రతిస్పందన ఉంటుందని ప్రధాని మోదీ హెచ్చరించారు.. ఇందుకు సమయాన్ని, విధానాన్ని, నిబంధనలను భారత సైన్యం స్వయంగా నిర్ణయిస్తుందన్నారు. అణ్వాయుధాల బెదిరింపులతో భారతదేశం వెనక్కి తగ్గబోదని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వ్యక్తులను, ప్రభుత్వాన్నీ వేరు చేయలేమని ప్రధాని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌లో 'స్టేట్', 'నాన్-స్టేట్ యాక్టర్స్' (గూండాలు) కలసి ఆడే ఆటలు ఇక కొనసాగవన్నారు. 22వ తేదీన జరిగిన పాక్ దాడికి ప్రతిగా 22 నిమిషాల్లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం చేశామని ప్రధాని పేర్కొన్నారు.



### పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం : ప్రధాని మోదీ

భారత్ ప్రతీకార దాడి చేస్తే ఫలితం ఎంత ఘోరంగా ఉంటుందో ప్రపంచానికి స్పష్టంగా చూపించామని, ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని నేలమట్టం చేయాలనే సంకల్పంతో ఉన్నారదన్నారు. భారత సైన్యం ప్రజల ఆశీర్వాదంతో ఆ సంకల్పాన్ని నెరవేర్చిందన్నారు. భారత ప్రభుత్వం మూడు దళాలకూ పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. పాకిస్తాన్‌ను మోకాళ్లపై సాగిలపడేలా చేయడానికి భారత సైన్యం చక్రవ్యూహం రచించిందని ప్రధాని మోదీ అన్నారు. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిగా మే 7న భారత్ ప్రతీకార సైనిక చర్య ప్రారంభించింది. ప్రభుత్వ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఆపరేషన్ సమయంలో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ తదితర ఉగ్రవాద గ్రూపులతో సంబంధమున్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

## వక్ఫ్ పిటిషన్లపై సుప్రీం కోర్టు తీర్పు రిజర్వ్




**ఢిల్లీ:** వక్ఫ్ చట్ట సవరణపై స్టే విధించాలన్న అంశంపై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం (మే22) ఈ పిటిషన్లపై బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ వాదనలు ఆసక్తికరంగా సాగాయి. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, అభిషేక్ మను సింఘ్వి వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలన్న విజ్ఞప్తిపై ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తన ఉత్తర్వులను రిజర్వ్ చేసింది.

## అణచివేతకు గురైన చోటే పోరాడాలి



**దిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిల్లీ యూనివర్సిటీని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖీలో మాట్లాడారు. యూనివర్సిటీ నార్త్ క్యాంపస్‌లో పలువురు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులతో విద్యాపరమైన సమస్యలపై ఆయన చర్చించారు. విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్షనేత సూచించారు. దిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులు హాజరై తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థుల భాగస్వామ్యం, సమ్మిళిత విద్యాసంస్థల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది. అధ్యాపక పదవుల్లో బడుగు వర్గాల ప్రాతినిధ్యం లేకపోవడంపై ఈ సందర్భంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత పదవుల నియామకాలల్లో కూడా తమ వర్గాలపై చిన్నచూపు ఉందని వారు కాంగ్రెస్ నేతకు తెలిపారు. జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయన్నారు. విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదని, గైర్హాజరు స్థితిగతులపై మార్కింగ్ చేపట్టకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "విద్యార్థులు డా. బీఆర్ అంబేద్కర్ సందేశాన్ని తప్పకుండా ఆచరించాలి.. విద్యార్థులు "చదవాలి, నిలదీయాలి, వ్యవస్థీకరించాలి". న్యాయమైన, సమగ్ర విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో స్టూడెంట్స్ కీలక పాత్ర పోషించాలి. విద్యార్థుల పాత్ర తరగతి గదులకు బయట కూడా ఉండాలి. అణచివేతకు గురైన, ప్రాతినిధ్యం తక్కువైన చోట హక్కుల కోసం పోరాడాలి" అని కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. రన్యారావుకు 'వెడ్డింగ్ గిఫ్ట్' ఇచ్చారు: కర్ణాటక మంత్రిపై డీకే శివకుమార్ వ్యాఖ్యలు కాగా.. విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చినందుకు వర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రౌణాక్ ఖాత్రీ రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

## కోడ్ భాషలో చాటింగ్

**ముంబై :** దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అహం పేరుతో 12 మందితో సిరిజ్ ఓ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, వరంగల్, విజయనగరం యువకులతో గ్రూప్ క్రియేట్ చేశాడు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ ఆదేశాలతో అహం సంస్థను ఏర్పాటు చేశాడు సిరాజ్. అహం సంస్థ కోసం 40 లక్షల నగదును సిరాజ్‌కు పంపాడు ఇమ్రాన్.పేలుళ్లకు కేసులో సిరాజ్, సమీర్‌ను 5 రోజుల కస్టడీకి అనుమతించింది కోర్టు. సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించారు. సిరాజ్, సమీర్ ఫోన్ చాటింగ్స్ రిట్రీవ్ చేశారు పోలీసులు. ఇన్‌స్టాలో కోడ్ భాషలో సిరాజ్, సమీర్ మాట్లాడుకున్నారు. అమెజాన్ నుంచి పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాలని చాటింగ్ చేశారు. విజయనగరంలో కెమికల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని సిరాజ్ నిర్ణయించాడు. కెమికల్ ల్యాబ్‌కు అందరినీ తీసుకొచ్చి ప్రయోగాలు చేసేలా సిరాజ్ ప్లాన్ చేశాడు.ఆర్‌ఎస్‌ఎస్ నేతలను టార్గెట్ చేద్దామని యువకులకు తెలిపాడు సిరాజ్. అది సక్సెస్ అయిన తర్వాత మరిన్ని పనులు చేద్దామని సిరాజ్ ప్లాన్ చేశాడు. ప్లాన్ రెడీ అయ్యింది, అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ చాటింగ్ చేశాడు. ఆర్డర్ చేసిన పేలుడు పదార్థాలను వీడియో చాటింగ్‌లో చూపెట్టుకున్నాడు సిరాజ్. 12 మంది కలిసి గ్రూప్ కాల్‌లో మాట్లాడుకుందామని తెలిపాడు సిరాజ్.


## తుర్కియేకి బలమైన సందేశం పంపాం - భారత్

**%ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ (%ాజూవతీఛ్ఱశీఅ ాఱఅశ్రీశీతీ%) సమయంలో పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతుగా నిలవడాన్ని భారత్ తీవ్రంగా పరిగణిస్తున్న విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని ఆ దేశానికి తెలియజేశామని, పాకిస్థాన్‌కు మద్దతిస్తే సీమాంతర ఉగ్రవాదాన్ని తుర్కియే ప్రోత్సహించినట్లు భావించాల్సి వస్తుందనే సందేశాన్ని పంపించామని దిల్లీ వెల్లడించింది. దశాబ్దాలుగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న దాయాది దేశాన్ని తుర్కియే కట్టడి చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. "సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు నిలిపివేయాలని తన మిత్రదేశమైన పాకిస్థాన్‌ను తుర్కియే బలంగా కోరుతుందని ఆశిస్తున్నాం. దశాబ్దాలుగా కేంద్రీకృతమైన ఉగ్రవాద వ్యవస్థలపై గట్టి చర్యలు తీసుకోవాలి. భారత్‌పై ఉగ్రదాడులు చేసే సంస్థలు, వాటికి మద్దతిస్తున్న దేశాలపై తుర్కియే కఠినవైఖరి తీసుకోవాలి. ఉగ్రవాదం అంశంలో ఎర్డోగాన్ సర్కార్ గట్టిగా వ్యవహరిస్తే రెండు దేశాల మధ్య సంబంధాలు నిర్మితమవుతాయి" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఇటీవల సెలబీ ఏవియేషనపై చర్యలు తీసుకోవడంపై స్పందిస్తూ.. భారత్‌లోని తుర్కియే రాయబార కార్యాలయంతో చర్చిస్తున్నట్లు జైశ్వాల్ వెల్లడించారు. అయితే, ఆ నిర్ణయాన్ని బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ (%దీజూూా%) తీసుకుందన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పాక్‌కు అండగా నిలిచిన తుర్కియేపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న వేళ.. ఆ దేశానికి చెందిన విమానయాన సేవల సంస్థకు సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

# మోడల్ డీఎస్సీ జయప్రదం చేయండి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

**బద్వేల్ మే 22 (ప్రజా జ్యోతి న్యూస్)** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28న మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షను డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని జయ ప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు గురువారం బద్వేల్ పట్టణంలోని స్థానిక సుందర య్య భవనం నందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కె మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... డివైఎఫ్ఐ పోరాట ఫలితంగా రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ సాధించడం జరిగిందని తెలిపారు ఈ క్రమంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మోడల్ డీఎస్సీ పేపర్ ను ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు గారు చేత తయారుచేయబడుతుందని అన్నారు. రాబోవు డీఎస్సీ పరీక్షకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఎస్జీటీ అభ్యర్థులకు మాత్రమే పరీక్ష నిర్వహిస్తున్నామని అభ్యర్థులు గమనించాలని తెలిపారు. ఎగ్జామ్ ఎంట్రీ ఫీజు 50 రూపాయలు అన్నారు. జిల్లాలోని అభ్యర్థులు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు సంప్రదించవలసిన నెంబర్ 90 59 41 4222, 7799506227, 8247236311, 8143256458. నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని వారు అన్నారు. ఈ ఎగ్జామ్ నిర్వహించే హాలు మైదుకూరు రోడ్డు నందు ఉన్న గౌతమ్ జూనియర్ కాలేజ్ లో ఎగ్జామ్ నిర్వహిస్తామని వారు తెలిపారు. కావున బద్వేల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు సకాలంలో వారి పేర్లు నమోదు చేయించుకోవాలని కోరుచున్నాము.




# నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్నాను






పాలకొల్లులో జరిగిన మహానాడులో మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి. (కొట్టి రామం )మే 22 :** వరుసగా మూడు సార్లు గెలిపించిన పాలకొల్లు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి క్షణం తీరకలేకుండా పనిచేస్తూ నియోజకవర్గం అభివృద్ధి కి పాటు పడుతూ నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నానని పాలకొల్లు శాసనసభ్యులు, రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు ఎస్ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి జరిగిన నియోజకవర్గం స్థాయి మహానాడులో మంత్రి నిమ్మల మాట్లాడుతూ 2014 ముందు పాలకొల్లులో ఎలా ఉండేదో 2014 తరువాత ఎంత అభివృద్ధి చెందిందో అందరికీ తెలిసిందేనని అన్నారు. 2019 నుండి 2024 వరకు ఒక్క ఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన వైసీపీ పాలకొల్లు కు చేసింది ఏమీ లేదన్నారు. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులకు వచ్చిన అనతి కాలంలోనే పాలకొల్లు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని 2029 నాటికి పాలకొల్లు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చేదిద్దా లన్న లక్ష్యంతో పని చేస్తున్నానని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గంలో బీసీలకు కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తున్నామని, అంబేద్కర్ విగ్రహాలు ఉన్నచోట వాటికి స్లాబ్లు నిర్మాణం చేస్తున్నామన్నారు. అదేవిధంగా చంద్రబాబు ఉద్యానవనం అబ్దుల్ కలాం పార్క్ ఎన్టీఆర్ బీవీకే ఓపెన్ థియేటర్ అన్ని పూర్తి చేస్తున్నామని అన్నారు. పాలకొల్లు లోని టిడ్కోఇళ్ల పై లబ్ధిదారుల పేరున తీసుకున్న రుణం అటు బ్యాంకు లోను లేదని, ఇండ్లు పూర్తి కాలేదని రుణాల పేరుతో లబ్ధిదారులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. త్వరలో నే టిడ్కోఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో తెలుగుదేశానికి బలమైన క్యాడర్ ఉందని ఎంతో మంది సీనియర్ నాయకులు ఉన్నారని అందరితో సమైక్యంగా కలిసి పనిచేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అండదండలతో మంత్రి బాధ్యతలు నెరవేరుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. న ఈ సందర్భంగా డిజిటల్ తెరపై తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ప్రసంగాలు చంద్రబాబు నాయుడు పాల్గొన్న కార్యక్ర మాల వీడియో విజువల్స్ సభలో పాల్గొన్న వారిని ఉత్తేజపరి చాయి. ఆనాటి ఎన్టీఆర్ ప్రసంగాలు ఆసక్తిగా వీక్షించారు. పాలకొల్లు నియోజకవర్గం టిడిపి నాయకులు డి వెంకటే శ్వరరావు పెచ్చెట్టి బాబు మామిడి శెట్టి పెద్దిరాజు పేతాన్ని శ్రీను గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు కర్నేని గౌరి నాయుడు, మండల, గ్రామ టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మినీ మహానాడులో సుగుణమ్మ ఘనంగా సత్కరించిన బీసీ నాయకులు ఆముదాల తులసీదాస్.





**మే 22,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** తిరుపతి కపిల తీర్థం వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మినీ మహానాడు కార్యక్రమాన్ని, మాజీ ఎమ్మెల్యే తిరుపతి ఇంచార్జ్ , ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెం ట్ శాలివాహన అధ్యక్షుడు ఆముదాల తులసీదాస్ పాల్గొని , సుగుణమ్మను, ఎమ్మెల్యేగా ,ఇంచార్జి,గా తిరుపతి తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకు అందుబాటులో ఉండి ,అందరి మన్ననలు పొందడం జరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పించిన,గ్రీనింగ్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిలో విజయం సాధించాలని హర్షద్వానాల మధ్య సభాపూర్వకంగా తెలపడం జరిగింది. అలాగే మినీ మహానాడు కార్యక్రమంలో ఆమెను పుష్పగుచ్ఛంతో శాలువాని కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.సీ. నాయకులు : గాండ్ల రాష్ట్ర నాయకులు జగన్నాథం తిరుపతి పార్లమెంట్ వడ్డెర సంఘం అధ్యక్షుడు: శ్రీరాములు , రజక సంఘం నాయకులు: శంకర , పాల్గొనడం జరిగింది.

## పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన మేఘన కోచింగ్ సెంటర్ విద్యార్థులను అభినందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల జిల్లా: బ్యూరో మే22(ప్రజా జ్యోతి)** నంద్యాల... ఏప్రిల్ 30వ తేదీన నిర్వహించిన పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాలలో ప్రతిభ కనపరిచిన మేఘన కోచింగ్ సెంటర్ విద్యార్థి కురువ .సాత్విక్ 120 మార్కులకు 119 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంక్ మరియు స్టేట్ 43 వ ర్యాంకు సాధించడం జరిగింది అదేవిధంగా అర్మాన్ అహమ్మద్ 107 మార్కులు , బి. పూర్విత 98 మార్కులతో స్టేట్ లెవెల్ ర్యాంకు సాధించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు వారిని ఘనంగా మెమెంటోలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... పాలీసెట్ ఎగ్జామ్ లో స్టేట్ లెవెల్ ర్యాంకులు నంద్యాల విద్యార్థులు సాధించడం చాలా సంతోషంగా ఉందని స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధించడానికి విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి తగిన రీతిలో కోచింగ్ ఇచ్చిన మేఘనా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయ సింహారెడ్డి ను మరియు స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని , విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మేఘన కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయ సింహ రెడ్డి మాట్లాడుతూ... గత 15 సంవత్సరాల నుండి మేఘనా కోచింగ్ సెంటర్లో స్టేట్ లెవెల్లో ర్యాంకు సాధించడం జరుగుతుందని , మా కోచింగ్ సెంటర్లో 235 మంది విద్యార్థులు ఎగ్జామ్ రాయగ అందులో 216 మంది విద్యార్థులు అర్హత సాధించారు 92 శాతం అర్హత సాధించడం జరిగిందని .స్టేట్ ర్యాంకులు మరియు జిల్లా 1%ర% ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన మా అధ్యాపక బృందమైన శివ , జమాల్ , మల్లికార్జున, హమీద్ , వంశీ , నరేష్ , వీరశేఖర్ మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## వేదకాలం నుంచే భారతదేశంలో యోగాధ్యయనం - ఆచార్య అప్పారావు




**మే 22,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 'యోగాంధ్ర-2025' ప్రచారంలో భాగంగా సెనేట్ హాల్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యస్వీయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య సిహెచ్. అప్పారావు ఈ సభలో ప్రసంగిస్తూ, వేదాలు,ఉపనిషత్తులలో యోగా ప్రాచీన మూలాలు వున్నాయని,శారీరక, మానసిక,భావోద్వేగ శ్రేయస్సు కోసం యోగా ఉపకరిస్తుందని నొక్కి చెప్పారు. గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ కృషిని ఆయన ప్రశంసించారు. ఆయన నాయకత్వంలో 2014లో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని గుర్తుచేశారు. 2015లో ప్రారంభమైన యోగా దినోత్సవంలో 192 కి పైగా దేశాలు పాల్గొన్నాయని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ, 'యోగాంధ్ర-2025 ' లో విశ్వవిద్యాలయం చురుకైన పాత్రను పోషిస్తుందని,మెరుగైన ఆరోగ్యం, ఒత్తిడిని అధిగమించడానికి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు యోగాను రోజువారీ అభ్యాసంగా స్వీకరించమని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య టి. దామోదరంబీ డీన్ ఆచార్య ఎన్. చంద్రాయుడుబీ అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ యాదవ్‌బీ కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. వివేక్‌బీ యోగా నిపుణురాలు డాక్టర్ నీరజ ప్రసంగాలు చేశారు. అనుభవజ్ఞులైన యోగా బోధకులు శ్రీ ధనంజయ్ , శ్రీ అమర్‌నాథ్ ప్రాథమిక యోగా అభ్యాసాలను ప్రదర్శించారు . ఎన్. ఎస్. ఎస్. సెల్ ,కల్చరల్ వింగ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఏపిఇఏపిసెట్-2025 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన యస్వీయూ ఉపకులపతి



**మే 22,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు ఈ రోజు ఉదయం( 22/5/2025)తిరుపతిలోని కరకంబాడి వద్ద గల శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాల, ఎస్. వి. ఇంజనీరింగ్ కళాశాల కేంద్రాలను ,ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి పక్షాన జరుగుతున్న ఏపి ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ -2025 పరీక్షలను పరిశీలించారు. . పరీక్ష కేంద్రంలో పరీక్ష ప్రశాంతంగా జరుగుతున్నాయని వారు అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం, కాకినాడ వారు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మే 21 నుండి 27 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి.

## వేడంగిలో హనుమజ్జయంతి పూజలు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి. (కొట్టి రామం ) మే 22 :** పోడూరు మండలం వేడంగి శెట్టిబలిజ పేట లోని రామాలయం వద్ద గురువారం హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి జక్కంశెట్టి రామకృష్ణ దంపతులు పూజా కార్యక్రమాలు జరిపారు. ఆలయ అర్చకులు కె భీమేశ్వరరావు వారి చేత గణపతి పూజ పంచామృత అభిషేకం సింధూర అర్చన నాగవల్లి అర్చన పుష్పార్చన నిరాజన మంత్రపుష్పములు పూజా కార్యక్రమములు జరిపించారు. అనంతరం జక్కంశెట్టి వీరబ్రహ్మం భక్తులకు పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు. పూజా కార్యక్రమాలలో స్థానిక పెద్దలు,భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లో లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు - డాక్టర్ వి మల్లేష్




**బద్వేల్ మే 22 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో గురువారం నాడు బద్వేల్ ఎన్జీవో హోమ్ నందు సబ్ డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె పట్టణ ఆరోగ్య కేంద్రం సురేంద్రనగర్ కోటవీధి గాంధీనగర్, డాక్టర్లు మరియు స్త్రీ వ్యాధి నిపుణులు మరియు, చిన్నపిల్లల వ్యాధుల నిపుణులు, రేడియాలజిస్టు స్వచ్ఛంద సంస్థ సభ్యులు వారిని సమావేశపరచి పి.సి.పి ఎన్ 1994 చట్టం పైన డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి మల్లేష్ అవగాహన కల్పించారు ప్రైవేట్ మరియు గవర్నమెంట్ ఆసుపత్రుల్లో స్కానింగ్ సెంటర్ నందు లింగ నిర్ధారణ జరిగినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు, అనంతరం స్కానింగ్ సెంటర్ ఇన్ స్పెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు,డాక్టర్ శరత్చంద్ర, డాక్టర్ సౌమ్య, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# డిఆర్ యుసిసి సమావేశంలో నరసాపురం

# రైలు సేవల అభివృద్ధిపై పలు ప్రతిపాదనలు

డిఅర్ యుసిసి మెంబర్ జక్కంపూడి కుమార్.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి( కొట్టి రామం )మే 22:** విజయవాడ లో నరేంద్ర పటేల్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన 133వ డివిజనల్ రైల్వే యూజర్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో నరసాపురం రైలు సేవల అభివృద్ధిపై పలు ప్రతిపాదనలు చేసి ముఖ్యమైన అభ్యర్థనలు, సమస్యలపై చర్చించామని డిఅర్ యుసిసి మెంబర్ జక్కంపూడి కుమార్ తెలిపారు. కరోనా సమయంలో నిలిపివేసిన నరసాపురం%-%విశాఖ పట్నం ట్రైన్ పునః ప్రారంభించాలని, నరసాపురం%-%నాగర్ సోల్ రైలు సేవను షిరిడీ వరకు విస్తరించాలని నరసాపురం నుంచి వారంలో ఒకసారి నడుపుతున్న బెంగళూరు స్పెషల్ ట్రైన్‌ను రెగ్యులర్ చేయాలని సమావేశంలో కోరానన్నారు. నరసాపురం%-%సరిపల్లి, పాలకొల్లు, వీరవాసరం, తదితర చోట్ల ఉన్న గేట్ల స్థానంలో అర్ యు బి లేదా అర్ ఒ బి లు నిర్మించాలని సమావేశం దృష్టికి తెచ్చామన్నారు. వీరవాసరం స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని. చుట్టుపక్కల గ్రామాల ప్రయాణికుల సౌలభ్యం కోసం ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపవలసిన అవసరం ఉందని నరసాపురం నుంచి నడిచే రైళ్లు పాత బోగీలతో నడవడం వల్ల



ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని అందువలన కొత్త బోగీలు చెయ్యాలని సమావేశంలో కోరామన్నారు. అరుణాచలం దర్శనం కోసం నరసాపురం నుంచి కాట్పాడి/విల్లుపురం మీదుగా ప్రత్యేక రైలు ఏర్పాటుచెయ్యాలని కోరటం జరిగిందన్నారు. పి ఎన్ అర్ స్టేటస్, రిజర్వేషన్ సమాచారం తెలుసుకోవటానికి రైల్వే స్టేషన్‌ల్లో డిజిటల్ డిస్ ప్లే లు ఏర్పాటు చేయాలని స్టేషన్‌కు వెళ్లే మార్గంలో స్టేషన్ పేరుతో స్పష్టమైన బోర్డు ఏర్పాటు చేయాలని సూచించామన్నారు. వందే భారత్ రైలు నరసాపురం%-%చెన్నై మార్గంలో ప్రారంభించాలనే డిమాండ్‌తో పాటు కోటిపల్లి%-%నరసాపురం రైల్వే ప్రాజెక్ట్‌ను వేగవంతం చేయాలని కోరారు ఈ ప్రతిపాదనలపై రైల్వే శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి, వాటిని పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళతామని తెలిపారన్నారు. రైల్వే రంగ అభివృద్ధికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ, రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి వర్యులు శ్రీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ రైల్వే జీఎం, డిఆర్‌ఎం లు చేస్తున్న నిర్విరామ కృషిని సమావేశంలో అభినందించామన్నారు. విజయవాడ డివిజన్ ఆదాయం రూ. 5,841 కోట్లు ఆర్జించిన నేపథ్యంలో సమావేశం లో పాల్గొన్న డిఅర్ యుసిసి సభ్యులు, రైల్వే అధికారులు అభినందనలు తెలిపారని కుమార్ తెలిపారు.

# పిఏసిఎస్ స్థలానికి హద్దు రాళ్ళు ఏర్పాటు





కబ్జాదారుని నుండి స్థలాన్ని స్వాదీనం చేసుకున్న రెవెన్యూ ,పోలీస్ అధికారులు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పోలీసుల భద్రత ,రెవెన్యూ ,సర్వే అధికారుల సహకారంతో పొందూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ( పిఏసిఎస్ )కు మేజర్ పంచాయతీ పరిధి జోగన్నపేట వద్ద సర్వే నెంబర్ 408 లో 26.5 సెంట్ల స్థలానికి హద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. ఇటీవల మండల పరిషత్ సాధారణ సమావేశంలో పిఏసిఎస్ స్థలం ఆక్రమణకు గురి అయిందని మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకువచ్చారు. రవికుమార్ ఆదేశాలతో పిఏసిఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు తమ స్థలానికి హద్దులు నిర్ణయించాలని స్థలానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు సమర్పించాలని రెవెన్యూ అధికారులను కోరారు. డ్యాక్యుమెంట్ లో పాత సర్వే నెంబర్ 1-11 కు కోరిలేషన్ సర్వెనెంబర్ 408 కావడంతో హద్దుల ఆధారంగా తహసీల్దార్ వెంకటేష్ రామాంజుల ,ఎస్. ఐ సత్యన్నారాయణ ఆధ్వర్యంలో సర్వేయర్ గణపతి నిర్ధారించిన కొలతలు ఆధారంగా సర్వే రాళ్ళని ఏర్పాటు చేశారు. ఈ సమయంలో జోగన్నపేట కు చెందిన ఓ వ్యక్తి ఈ స్థలం తమదంటూ వాదనలు వినిపించారు. మీ వద్ద ఉన్న డ్యాక్యుమెంట్లు సమర్పిస్తే విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. సహేతుకమైన డాక్యుమెంట్ల తో కార్యాలయానికి రావాలని తహసీల్దార్ సూచించారు. హద్దులు ప్రాప్తికి రైతుల సమక్షంలో ప్రస్తుతానికి హద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీసర్ చంటి బా బు,పి. ఏ.సి.ఎస్ స్పెషల్ ఆఫీసర్ ఎం శ్రీనివాస రావు ,డి.సి.సి.బి మేనేజర్ కిషోర్ ,పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ పాపినాయుడు, పి.ఏ.సి.ఎస్ సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు





వేకువజాము నుండి ప్రత్యేక అభిషేకాలు , పూజలు

అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

జై శ్రీరామ్ ,జై హనుమాన్ అంటూ మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** సింధూర ప్రియుడు ,శ్రీరాముడిని నమ్మిన భక్తుడు ,నమ్మిన వారికి నేనున్నా అంటూ వరాలిచ్చే దేవుడు ఆంజనేయుడు. అటువంటి ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను పొందూరు మండల కేంద్రం లో వెలసి యున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచముఖ ఆంజనేయ స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరిశర్మ, శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ వేకువజాము నుండి పంచామృత అభిషేకాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దర్శనం చేస్తున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. జై శ్రీరామ్ ,జై హనుమాన్ అంటూ ఆలయం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ దాతలు అయినటువంటి అనకాపల్లి సంతోష్ కుమార్ , శ్రావణి దంపతులు పురోహితుల వేదమంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మ్రొక్కు లు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆరవిల్లి శేఖర్ శర్మ మాట్లాడుతూ ఆంజనేయుడిని పూజించిన వారికి సకల పాపాలు తొలగి విముక్తి లభిస్తుందని తెలిపారు. హనుమాన్ జయంతి రోజున ఉపవాస దీక్షను ఆచరించటం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు

## దళ్ళవలసలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం దళ్ళవలస గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు ఆధ్వర్యంలో తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కిలాన సూర్యారావు , స్థానిక సర్పంచ్ కిలాన జ్యోతి తిరుమల రావు, కిలాన రామకృష్ణ ,సాయి కుటుంబ సభ్యులు స్వామివారికి పంచామృత అభిషేకాలు ,సహస్ర తమలార్చన ,సింధూర పూజలు చేశారు. గ్రామస్తులు వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల తాకిడి తో ఆలయం ఆధ్యాత్మికతను సంతరించుకుంది.అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



## అందుబాటులో లేని వ్యవసాయ శాఖ అధికారిని.



**అనంతగిరి మే. 22 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ప్రజలకు అందుబాటులో ఉండవలసిన ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులో లేకపోవడం వలన మండల ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రమైన అనంతగిరి వ్యవసాయ శాఖ కార్యాలయ అధికారిని నెలల తరబడి కార్యాలయంలో అందుబాటులో ఉండకపోవడం వల్ల గిరిజన రైతులు అనేక అవస్థలు పడి ఇంటి ముఖం పడుతున్నారు. గతంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వ్యవసాయ సూచనలు సలహాలు ఇచ్చేవారని.కానీ ప్రస్తుత వ్యవసాయ శాఖ అధికారిని అడ్రస్ కార్యాలయంలో కానరాద నీ.కార్యాలయం కూడా సోమవారం ఒక్కరోజే తూ.తూ మంత్రంగా తెరిచి మరుసటి రోజు నుండి కార్యాలయం మూసివేసి ఉంటారని.రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో కార్యాలయం ఉన్న అధికారిని మాత్రం సున్నాగా ఉందని విమర్శించారు వైయస్సార్ ప్రభుత్వంలో అధికారులు అంతంత మాత్రంగా ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేసే వారిని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన నుండి మండల శాఖ అధికారులు తూ తూ ఇప్పటికైనామంత్రంగా విధులు నిర్వహిస్తూ విధులకు తరచూ ఎగనామం పెడుతున్నారు. ఒక్క వ్యవసాయ శాఖ అధికారినే కాకుండ ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు కూడా ఉన్నారు. అధికారిని పనితీరుపై ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు. అధికారిని రాక కోసం కార్యాలయం బయటఎదురుచూస్తున్న గిరిజనుడు ఇప్పటికైనా అనంతగిరి ఎంపీ.డీ.వో కుమార్ స్పందించి. అధికారులు పనితీరుపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

## శ్రీ శక్తి పీఠంలో వేడుకగా హనుమాన్ జయంతి వేడుకలు....

**లక్ష తమలపాకులు, లక్ష అరటి పండ్లతో స్వామివారికి అభిషేకం.**



**మే 22,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** రాయల చెరువు కట్టపై వెలసిన శ్రీ శక్తిపీఠం మహాక్షేత్రంలో హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్త జన కామ్య సిద్ధ్యర్థం వెలసిన శ్రీ మళయాళ హనుమంతునికి శత సహస్ర నాగవల్లి దళార్చన (లక్ష తమలపాకులతో అర్చన) కన్నుల పండుగ జరిగింది. అనంతరం శత సహస్ర కదళీ ఫలములతో (లక్ష అరటిపండ్ల ) మహా నైవేద్య సమర్పణ చేశారు. లక్ష అరటిపండ్లు, లక్ష తమలపాకుల అలంకారంలో స్వామి భక్తజన వల్లభుడుగా దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ తాపస మన్యుర్ పాశుపత పంచవక్త్ర హనుమత్ హెూమము భక్తిశ్రద్ధలతో జరిగినది. పూజ అనంతరం పరమ పూజ్య స్వామి వారు మరియు పూజ్య మాతాజీ వారు, వారి అమృత హస్తములచే ఫలములను భక్తులకు పంచి పెట్టరు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి గురుదేవుల ఆశీర్వచనములు అందుకున్నారు. మిగిలిన పండ్లను తిరుపతి నగర పరిసర ప్రాంతాలలో ఉన్న అనాధాశ్రమములలో, ప్రభుత్వ ఆసుపత్రులలో మరియు నిరాశ్రీయులకు అందజేశారు.

## పరిష్కారం కానీ ప్రజా వినతుల పరిష్కార వేదిక అర్జీలు

చెరువుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు ముత్యాల నాయుడు.



**శృంగవరపుకోట. ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా వినతుల పరిష్కార వేదిక ద్వారా చేసిన అర్జీలు కనీసం 20 శాతం కూడా పరిష్కారం కావటం లేదని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శృంగవరపుకోట మండల అధ్యక్షుడు ముత్యాలనాయుడు ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వినతుల పరిష్కార వేదికలో అర్జీలు పరిష్కారం కాక ఫిర్యాదు చేసిన వారే మరల మరల ఫిర్యాదులు చేస్తున్నారని ఇప్పటివరకు అర్జీల పరిష్కారంలో ఎన్ని ఎకరాల ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారో రెవెన్యూ అధికారులు తెలపాలని. వినతల పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత తాసిల్దార్ కు ఆన్లైన్ ద్వారా ఆదేశాలు వచ్చినప్పటికీ అర్జీలను డిస్పోజ్ చేయడమే తప్ప పరిష్కారం చూపటం లేదని రెవెన్యూ అధికారులు అర్జీలు పరిష్కరించడంలో నీళ్లు నమ్మడం పై జిల్లా అధికారులు దృష్టి సారించాలని ప్రభుత్వ భూములను కాపాడటంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వెనుక ఏ ఏ బాగోతం దాగి ఉందో విచారణ చేయించాలని జల వనరులను అక్రమాల చెర నుండి కాపాడాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో త్వరలో పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని ఆయన హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జన్మోత్సవం



**గుంతకల్లు మే 22 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా గురువారం నగర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గుంతకల్లు కన్యకా పరమేశ్వరి ఆలయం నుండి కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు హనుమాన్ చాలీసా పటిస్తూ ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని గ్రామోత్సవంగా నిర్వహించారు.దాదాపు వెయ్యి మంది భక్తులు పాదయాత్ర ద్వారా కసాపురం చేరుకొని నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాల స్వీకరించి అనంతరం శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సముదాయంలో అల్పాహారము స్వీకరించారు.ఈ కార్యక్రమం లో నగర ఉత్సవ సమితి నాయకులు మరియు ఆర్యవైశ్య సంఘం మహిళ లు,నాయకులు,హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## బిసి రైతు పోతుల రాజు చెందిన పొలం ఆయుర్వేద కళాశాల నిర్వాహకులు


# డా.వెంకటేశులు భూకబ్జా పై తహసీల్దార్ ఎండార్స్మెంట్ జారీ

**రెవెన్యూ సదస్సుల విచారణలో భూ ఆక్రమణ తేల్చిన రెవెన్యూ అధికారులు**



**గుంతకల్లు మే 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని తిమ్మాపురం గ్రామం బీసీ కులానికి చెందిన వ్యవసాయ రైతు స్వర్గీయ పోతుల రాజు చెందిన వ్యవసాయ పొలం సర్వేనెంబర్ 63 నందు దాదాపుగా ఒక ఎకరం పైగా ఆయుర్వేద కళాశాలకు చెందిన డాక్టర్ వెంకటేశ్వర చౌదరి మరియు గోపాల్ ఎటువంటి డాక్యుమెంట్ లేకుండా భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన విషయం ఎన్నో సంవత్సరాలుగా పోతుల రాజు రెవెన్యూ అధికారులకు చుట్టూ తిరిగి దీని విషయంపై విచారణ జరిపి వాస్తవది నివేదిక ఇవ్వవలెనని విన్నవించుకోవడం జరిగినది అయితే ఆనాటి అధికారులు పట్టించుకోకుండా పోలీస్ అధికారులు అప్పటి రెవెన్యూ అధికారులు పోతల రాజు కుటుంబానికి న్యాయం చేయకపోగా బైండోవర్ కేసులు, సివిల్ కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేశారు. భూ కబ్జాదారులు కుల,ఆర్థిక, అధికార బలమును అడ్డం పెట్టుకొని అధికారులను తప్పుదారి పట్టిస్తూ సరైన భూమికి సంబంధించిన కొలతలు లేకుండా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తూ, దౌర్జన్యానికి పాల్పడుతూ వస్తున్న విషయాన్ని రైతు కుటుంబం అధికారులకు తెలియజేశారు.అయితే ఇటీవల ప్రభుత్వం రెవెన్యూ సదస్సులలో గౌరవ ముఖ్యమంత్రి కి,రెవిన్యూ మంత్రి కి పోతుల రాజు కుటుంబ సభ్యులు తెలియజేసి న్యాయం చేయాలని అర్జీ పెట్టుకోవడం జరిగినది. దీనిపైన వాస్తవం నివేదిక ఇవ్వాలని కలెక్టర్ నుండి తాసిల్దార్ కి ఆదేశాలు రావడంతో తహసీల్దార్ పొలంలోకి వెళ్లి పరిశీలించి, విచారించి ఎండార్స్మెంట్ రూపంలో సంబంధిత అధికారులకు,బాధితులకు అందజేయడమైనది.దీనిపై రాష్ట్రవ్యాప్తంగా బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన సంఘాలు పోరాడిన విషయం తెలిసినదే అయితే బాధితు డు సందే పోతుల రాజు ఇటీవల దీనిపై మానసిక క్షోభకు గురి అయ్యి చనిపోవడం జరిగినది.ఏది ఏమైనా వాస్తవ నివేదికను అందజేసిన రెవెన్యూ అధికారులకు పోతల రాజు కుటుంబం ధన్యవాదాలు తెలియజేయడమైనది.దీనిపై హైకోర్టుకు వెళ్లి తగిన న్యాయం పొందగలమని తెలియజేశారు.

## కోవిడ్ విస్తరిస్తున్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



**తాళ్లపూడి,మే22, ప్రజా జ్యోతి న్యూస్** ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ప్రస్తుతం కొన్ని దేశాల్లో కోవిడ్ 19 విస్తరిస్తున్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హారిక గుప్తా, డాక్టర్ బి. దుర్గా భవాని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రార్థన సమావేశం, సామాజిక సమావేశాలు, పార్టీలు, విధులు వంటి అన్ని సామూహిక సమావేశాలకు దూరంగా ఉండాలి అని అన్నారు. వృద్ధులు (60 సంవత్సరాల కన్నా ఎక్కువ) మరియు గర్భిణీ స్త్రీలు ఇళ్లలోనే ఉండాలని సూచించారు. తుమ్మినప్పుడు చేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. అధిక రద్దీ ప్రాంతాలలో మాస్కు లు ధరించడం వలన వైరస్ వ్యాప్తిని తగ్గించడంలో సహాయ పడుతుందన్నారు. చలి జ్వరం లేదా చలి, దగ్గు, అలసట, గొంతు నొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల లేదా శరీర నొప్పులు, ముక్కు కారటం, వికారం, వాంతులు లేదా విరేచనాలు లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ని సంప్రదించాలని అన్నారు. అనారోగ్యంతో ఉంటే ఇంట్లో విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఇతరులను కాపాడిన వారు అవుతారన్నారు

## పోలవారాన్ని జిల్లా కేంద్రంగా చేయడానికి చర్యలు తీసుకోవడం హర్షనీయం...

**పోలవరం జిల్లా సాధన సమితి నాయకులు.**

పోలవరం ప్రాజెక్టులో ముంపు మండలాల అన్నింటినీ కలిపి పోలవరం జిల్లాగా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవడం పట్ల పోలవరం జిల్లా సాధన సమితి నాయకులు హర్ష వ్యక్తం చేశారు. గురువారం పోలవరం లోనే ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పోలవరం జిల్లా సాధన సమితి సమావేశంలో నాళ్ళం గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాళ్ళం గాంధీ మాట్లాడుతూ ముంపు మండలాల అన్నింటిని కలిపి పోలవరం జిల్లా కేంద్రంగా చేసి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు తో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మనస్ఫూర్తిగా ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులతో పాటు, పోలవరం మండల ప్రజలు కూడా స్వాగతించారు కానీ పనులు కూడా లేకుండా వలస వెళ్లే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారం లేక వ్యాపారస్తులు ఆర్థిక ఇబ్బందులతో కూరుకు పోతున్నారు. నిర్వాసితులతో పాటు ప్రాజెక్టు సమీప ప్రాంతంలోనే ఉమ్మడి పశ్చిమ ,తూర్పుగోదావరి జిల్లాల గ్రామస్తులు కూడా పోలవరం ప్రాజెక్టు వలన ప్రజలు అప్పులు చేసి కుటుంబాలను గడుపుకోవాల్సిన పరిస్థితుల లో అల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం ముంపు గ్రామాల వారి గుండెల్లో ఆనందోత్సవాలు వెల్లు విరిసాయి. ముంపు మండలాల అన్నీ పోలవరం జిల్లా కేంద్రంగా ఒకే జిల్లా కేంద్రంగా తీసుకు వచ్చి అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు. ఈ సమావేశంలో పోలవారం జిల్లా సాధన సమితి నాయకులు బుగ్గ మురళీకృష్ణ, కొణతాల ప్రసాద్, సొబ్బన మోహన్, మంగిన వెంకటరమణ, ముత్యాల రాంబాబు, గ్రంధి బాలకృష్ణ, సొబ్బన రాజశేఖర్ బాబు, యడ్ల వినోద్ ,పట్నాల నారాయణరావు తదితరులు ?

## రైళ్లపై రాళ్ళు రువ్వడం, అక్రమంగా ప్రయాణించడం, పశువులు ఢీకొట్టడం వంటి సంఘటనల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఆర్పిఎఫ్




**గుంతకల్లు మే 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఆర్పిఎఫ్ ఏ ఎస్ ఐ పి ఎఫ్. ఎం.ఈరేసు, ఆర్ పి ఎఫ్. ఏ ఎస్ ఐ. కె.రవి శంకర్ రావు, గురువారం గుంటకల్లు రైల్వే స్టేషన్ నుండి, పట్టణంలోని తిమ్మంచర్ల రైల్వే ట్రాక్ వరకు పెట్రోలింగ్ నిర్వహించి, గుంటకల్లు మరియు తిమ్మంచర్ల రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న కే.యం. నెంబర్ 441/23 వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, మరియు రైళ్లపై రాళ్ళు రువ్వడం, రైల్వే ట్రాక్‌లపై కూర్చోవడం,రైల్వే ట్రాక్‌పై రాళ్ళు ఉంచడం మరియు రైల్వే ట్రాక్ లోకి చొరబడటం, రైళ్లలో టికెట్ లేకుండా ప్రయాణించడం, ట్రాక్ పై పశువులను వదలడం వంటి సంఘటనల పరిణామాలను మరియు రైల్వే చట్టాలు, శిక్షలు గురించి సమీపంలోని నివసిస్తున్న ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు.అలాంటి కార్యకలాపాలలో పాల్గొన కూడదని,అలాంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జవహర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించిన రైల్వే పరిరక్షణ సమితి



**కొవ్వూరు, తాళ్లపూడి మే 22, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు రైల్వేస్టేషన్ పరిరక్షణ సమితి సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియుక్తులైన మాజీ మంత్రి, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జవహర్ ని కలసి, అభినందించన కొవ్వూరు పట్టణ ప్రజల సమితి. ఈ సందర్భంగా కొవ్వూరు చుట్టు పక్కల ఉన్న ప్రజలకు ప్రయాణం సౌకర్యంగా ఉండాలంటే కొవ్వూరులో పలు రైళ్లు ఆగాలనివిన్నవించు కున్నారు ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా రైల్వే డి ఆర్ ఎం. కి సమన్లు జారీ చేసి, రైలు హాల్ట్ ల పునరుద్దరణ కోసం కృషి చేస్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో హాజీబు జగన్నాథ రావ్, గారపాటి రామ్మోహన్ రావ్, వి టి. విల్సన్ రాజ్, వి వీ. రావు, వివిఎస్. మూర్తి, తరుణ్ కుమార్, రామారావు, టి డి ఎల్ ప్రసాద్, వై. కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సుబ్రహ్మణ్య నాగ ప్రతిష్ట కార్యక్రమాలు



**తాళ్లపూడి ,మే22, ప్రజాజ్యోతి న్యూస్** స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసునామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి 6-6-2025 శుక్రవారం నుండి ది.8-6-2025 ఆదివారం వరకు సామూహిక శ్రీ సుబ్రహ్మణ్య నాగ ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించబడునని కౌతారపు శశిశేఖర శర్మ తెలిపారు 8-6-2025 ఆదివారం ఉదయం గం7.42ని లకు స్వాతి నక్షత్రయుక్త మిధున లగ్నమందు ప్రాణప్రతిష్ఠ జరుగును. కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గోని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి తరించవలసినదిగా కోరుచున్నా మన్నారు ది. 6-6-2025 శుక్రవారం ఉదయం 8 గంల నుండి: గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, గోపూజ, షోడస స్తంబ పూజ, వాస్తుపూజ, శాలాప్రవేశం, ప్రధాన కలశ ఆరాధన, జలాధివాసం, క్షీరాధివాసం, పంచగవ్యాధి వాసములు, మంగళ నీరాజనములు సాయంత్రం 4 గం?లనుండి: అగ్ని ప్రతిష్ఠ, గణపతి పూర్వక మండవ దేవతా హెూమములు, ధ్యాన, వస్త్ర, రత్నాధివాసములు, అంకురారోపణ, మంగళ నీరాజన తీర్థప్రసాద వినియోగం. ది.7-6-2025 ఉదయం 8 గరల నుండి: ప్రాత: కాలపూజ, వేద పారాయణ, మూల మంత్ర తర్పణలు, స్థిరవారం దీక్షా దేవతా హెూమం, మహాస్నపనం, సుబ్రహ్మణ్యస్వామికి ఏకాదశ వారాభిషేకం, అనంతరం "సుబ్రహ్మణ్య హెూమం" సాయంత్రం 4 గం౦ఎల నుండి: సాయంకాల పూజ, దీక్షా హెూమం, మూలమంత్ర హెూమం, కళాహెూమం, మూర్తి హెూమము, అంగ హెూమములు, కుశ, పుష్ప శయ్యాధివాసములు, వేద స్వస్తి దర్భారుసేవ, మంగళ నీరాజనం. ది.8-6-2025 ఆదివారం ఉదయం: గణపతి పూజ, దీక్షా హెూమం, మూలమంత్ర హెూమం, అంగ హెూమములు, గర్తన్యాసం, రత్నన్యాసం, బింబ ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, కళావాహన పూర్వ ప్రాణ ప్రతిష్ట ఉదయం గం 7.42 లకు (స్వాతి నక్షత్రయుక్త మిధున లగ్నమందు) అనంతరం మహానీరాజనం, శాంతికళ్యాణం, పండిత సత్కారం, మహాదాశీర్వచనం అత్యంత ఘనంగా నిర్వహించబడునని ఆలయ అర్చకులు కౌతరపు విశ్వనాథ శర్మ మరియు శశిశేఖర మిత్రబృందం తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆంజనేయ స్వామి ఆలయాలు జై హనుమాన్ నామస్మరణ తో మారు మ్రోగాయి. భక్తుల తాకిడి తో ఆలయ ప్రాంగణం కిటకిట లాడింది. పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వేలసి యున్న శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు స్వామి వారికి పంచామృత అభిషేకం ,సింధూర తైలాభిషేకం ,తమలపాకులు , నిమ్మకాయలు ,సింధూరం తో మన్య సూక్త సహితంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు ,మొక్కు లు చెల్లించుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో కరెన్సీ నోట్లు నాణెములు స్టాంపులు ప్రదర్శన.



**పాలకొల్లు :** స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం గ్రంథాలయ అధికారిణి వర్ధనపు శాంతకుమారి అధ్యక్షతన అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ సేకరించిన వివిధ దేశాల కరెన్సీలలోని జీవ వైవిధ్య అంశంనకు సంబంధించిన కరెన్సీ నోట్లను, నాణెములను, పోస్టల్ స్టాంపులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ రిసోర్స్ పర్సన్ కే.వీ.వీ. సత్య నారాయణ, గ్రంథాలయ పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో యోగ మాసం పై సమావేశం ఎంపీడీవో విశ్వమోహన్...





**ప్రజా జ్యోతి తుగ్గలి :** యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పటిష్ట ప్రణాళికతో సిద్ధం కావాలని తుగ్గలి మండలం అభివృద్ధి అధికారి విశ్వమోహన్ అధికారులకు ఆదేశించారు.తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో యోగ మాసం పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 21 నుండి జూన్21వ తేదీ వరకు నెల రోజులు పాటు యోగ మాసంగా పాటిస్తూ యోగా సాధన పై గ్రామస్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.విద్యార్థులు, యువతి,యువకులు ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ కార్యక్రమంలో భాగ్యస్వామ్యం చేస్తామని తెలిపారు,నెల రోజులు పాటు జరిగే యోగాంధ్ర జయప్రదం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.ఈ సమావేశానికి హాజరైన తహశీల్దార్ రమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, ఏవో భాషా, ఏపీవో హేమ సుందర్, ఏపిఎం రాధాకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంబిక, త్రివేణి,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్, రాంబ్రహ్మం, హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిక్కోలులో మరో అవినీతి అధికారి.

**రూ.1.78 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కిన అవినీతి అధికారి శ్రీధర్**



**శ్రీకాకుళం మే 22, ప్రజా జ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాసలో గురువారం తూనికలు, కొలతలు శాఖ కార్యాలయం లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో తూనికలు, కొలతల శాఖ అధికారి శ్రీధర్ రూ.1.78 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. శ్రీధర్ పై కేసు నమోదు చేసి, కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు జిల్లా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.ఈ దాడుల్లో డీఎస్పీ తో పాటు ఏసీబీ సీఐ భాస్కర్ రావు పాల్గొన్నారు.

## జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మండల్ లెవెల్ మీటింగ్.



**పాతపట్నం మే 22, ప్రజా జ్యోతి న్యూస్..** ప్రకృతి వ్యవసాయ విభాగం లో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల్ లెవల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.డీపీఎం క్యాడర్స్ యొక్క పనితీరు సొంత పొలాల వివరాలు పిఎండీఎస్ టార్గెట్స్ అచీవ్మెంట్స్ అని తెలుసుకుని రైతులకు ప్రకృతి వ్యవసాయాన్ని మరింత దగ్గర చేయాలని ప్రతి రైతు కూడా నవధాన్యాల సాగు పద్ధతి పాటించాలని ఈ పద్ధతి పాటించడం వలన కలిగిన ప్రయోజనాలను అన్ని వివరించి చెప్పడం జరిగింది.. ప్రతి క్యాడర్ కూడా కనీసం 25 వేల రూపాయలు సంపాదించేలా ప్రణాళిక చేసుకోవాలని ఈ ప్రకృతి వ్యవసాయం మరింత ముందుకు సాగాలి అంటే పశు సంపద అనేది చాలా అవసరం ఉంది కావున ప్రతి రైతు దగ్గర కూడా పశు సంపద పెంచడానికి ప్రణాళిక చేసుకోమని చెప్పడం జరిగింది, ఖరీఫ్ కాలానికి అవసరమైన వనరులు అన్ని ఎన్పిఎం షాప్ లో అందుబాటులో ఉండేలా చూడాలని క్యాడర్స్ కి పిలుపునిచ్చారు.. మండలంలో ప్రకృతి వ్యవసాయం మరింత ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రణాళిక చేసుకొని మండలంలో పంటల వారీగా దిగుబడిలో పెంచాలని, భూమి సారాన్ని పెంచాలని చెప్పడం జరిగింది, పిఎండిఎస్ వలన అనేక రకమైనటువంటి ప్రయోజనాలు ఉన్నాయి వాటిని రైతులకు తెలియజేసి అందరూ కూడా ఇ నవధాన్యాలు సాగు కార్యక్రమంలో పాల భాగస్తులు అయ్యేలా చేయాలని క్యాడర్స్ కి సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంఎంటిఎల్ సువర్ణ రాజు, ఎన్ ఫ్ ఎ ముసలయ్య , ఏం.టి సంజీవరావు ,మెంటర్ మీనాక్షి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

## శ్రీ ఆంజనేయస్వామి తిరునాళ్ళ రథోత్సవం వైభవంగా నిర్వహణ



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి కృష్ణాపురం కొండలలో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవాన్ని రథోత్సవ వడ్ల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు, స్వామి భక్తుల కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపను అందుకున్నారు. ఆంజనేయస్వామి దేవస్థానం పూజారి వడ్ల ప్రహల్లాద్ మాట్లాడుతూ, కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామి పూజ, హెూమం వంటి ధార్మిక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. అని అన్నారు,అనంతరం రాత్రి 8 గంటల నుండి తుగ్గలి భజన బృందం వారిచే భజన కార్యక్రమం ప్రారంభించనున్నారు, ప్రసాద వితరణ నిర్వహించబడ్డాయి. శుభ్రత, భద్రత తదితర పనులు సవ్యంగా జరిగాయి. ఈ మహోత్సవాన్ని సందర్శించిన ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల ఉత్సాహం, కృషి వల్ల ఈ వేడుక సఫలమయ్యింది.

## జిల్లా కేంద్రంలో మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ ..



**పాతపట్నం మే22 ప్రజా జ్యోతి న్యూస్** పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. నాలాంటి సామాన్యులను చట్టసభలకు పంపించిన ఘనత తెలుగుదేశం పార్టీది,కార్యకర్తలది రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఒక్క కార్యకర్తా జరుపుకునే ఏకైక పండగ మహానాడు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని 80 ఫీట్ రోడ్డులో గల ఎన్టీఆర్ భవన్ ఆవరణలో ఈరోజు జరుగుతున్నటువంటి మినీ మహానాడు కార్యక్రమంలో కేంద్ర పౌర విమాన యాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు,జిల్లా పార్టీ అధ్యక్షులు,జిల్లా ముఖ్య నాయకులు అలాగే సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మూడు రోజులు పాటు జరుపుకునే ఏకైక పండుగ మహానాడు కార్యక్రమమని కొనియాడారు,అలాగే తెలుగువాడి ఆత్మగౌరవం కోసం అన్న,స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రతీ పేదవాడికి కూడు,గూడు,గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు అదేవిధంగా పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు నాలాంటి సామాన్యులను ఎందరినో చట్టసభలకు పంపించిన ఘనత తెలుగుదేశం పార్టీది,తెలుగుదేశం కార్యకర్తలదేనని జీవితాంతం ఏమిచ్చినా పార్టీని,కార్యకర్తల రుణాన్ని తీర్చుకోలేమని తెలిపారు,రానున్న కాలంలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా తిరంగా యాత్ర.






**ప్రాణాలర్పించిన వీర సైనికులకుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటాం**

**మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**

**పోడూరు /పెనుమంట్ర, మే 22,ప్రజాజ్యోతి న్యూస్. (రిపోర్టర్ కె కె ఆర్ వెంకట్ ).** తెహల్గాం పర్యాటకులను హతమార్చిన పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేసిన దాడి అభినందనీయమని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరం నుండి కోడేరు వరకు తిరంగా యాత్రను ఆయన గురువారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యటకులపై మరణాహెూమాకు ప్రతి దాడులకు దేశం గర్వించే విధంగా భారత సైన్యం పనిచేయడం అభినందనీయం అన్నారు. దేశ సమగ్రత ను కాపాడడంలో నరేంద్ర మోడీ కృషిఅభినం దనీయం అన్నారు. తొలితదేశ రక్షణలో పనిచేసిన మాజీ సైనికులైన చిట్టూరి సత్యనారాయణ, మన్నే రమేష్, బాలం రమేష్, కుసుమే జగదీష్ కుమార్, దారపు రెడ్డి నాగచంద్రం లను ఎమ్మెల్యే పితానిసత్యనారాయణ సత్కరించారు. దేశ రక్షణలో ఆపరేషన్ సింధూర్లో ప్రాణాలు అర్పించిన వీర జావాన్లకు నివాళి అర్పించారు. దేశభద్రతలు ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఏకకాలంలో 30 నిమిషాలలో 9 స్థావరాలను మట్టు పెట్టిన భారత సైన్యాన్ని అభినందించారు. భారతదేశంపై పాకిస్తాన్ కవ్వింపు చర్యలు చేపట్టిన శాంతికాముఖంగా ఉంటే పర్యాటకులపై మరణ హెూమం చేయడంపై త్రివిద దళాలు చేసిన ప్రతి దాడిలో పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టి భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన సైనికులకు హ్యాండ్సప్ అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగమర్తి సూర్య కుమారి, తమ్మినేడి ప్రసాద్, వెలగల బుల్లి రామిరెడ్డి, తమనంపూడి శ్రీరామ దుర్గారెడ్డి, గంటా వాసు, చింతపల్లి రామకృష్ణ, కోయ వెంకట్ కార్తీక్, కే హెచ్ వి ప్రసాద్ రెడ్డి, గణపతినీడి రాంబాబు, తేతలి రాజారెడ్డి, రాజేంద్రప్రసాద్, పితాని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో

# కనుల పండుగ హనుమాన్ జన్మోత్సవం





**గుంతకల్లు మే 22 (ప్రజా జ్యోతి):** గురువారం హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని కసాపురం కసాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాత్రి దేవాలయంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచాఅమృతముతో అభిషేకం,నాగవల్లి, దళార్చన సింధూరార్చన, పుష్పాలంక రణ నిర్వహించడం జరిగినది. ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి,రాకేశ్ స్వామి, ధర్మకర్తలు తలారి.పరుశు రాముడు,శకుంతలమ్మ దంపతులు చేతుల మీదుగా మహా వైభవంగా పూజలు నిర్వహించారు. అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నార.పూజా కార్యక్రమంలో గుంతకల్లు తాసిల్దార్ రమాదేవి,ఒకటవ పట్టణ సిఐ మనోహర్,రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, కసాపురం ఎస్సై వెంకట స్వామి,గుత్తి ఎస్సై సురేష్,మరియు కానిస్టేబుల్స్ ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ధర్మకర్త తలారి పరుశు రాముడు మాట్లాడు తూ ప్రజలందరికీ హనుమాన్ జన్మోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ,హనుమంతుని జన్మదినోత్సవం వైశాఖ శుద్ధ దశమి నాడు జరుపు కుంటూ ఈ రోజున హనుమాన్ భక్తులు రోజంతా ఉపవాసం ఉండి హనుమాన్ చాలీసా పారాయణం,రామనామ జపం చేస్తారు.హనుమంతుని జన్మవృత్తాంతం శివమహాపు రాణం,రామాయణం మొదలైన గ్రంథాలలో అనేకానేక గాధలతో వివరించబడి ఉంది హిందూ పురాణా కథల ప్రకారం పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను కేసరి అనే వానరవీరుడు ఆమెను పెళ్లాడెను వారు సంతానం కొరకు భక్తితో శివుని ఆరాధిం చి అప్పుడు వాయుదేవుడు శివుని తేజమును పండు రూపంలో అంజన్న కొసగెను అంజన్నకు జన్మనిచ్చిన సుతుడే ఆంజనేయుడు కేసరి నందనుడని వాయదేవుని అనుగ్రహంతో జన్మించినం దున వాయు సుతుడని కూడా అంటారు.ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈరోజు ప్రసన్నాంజనేయ స్వామి జన్మోత్సవం కనుల పండుగ జరగడం చాలా సంతోషం ప్రతి నిత్యము దేవస్థానంలో విశేష విశిష్ట అయిన పూజా కార్యక్రమలు జరుగుతూ ఉండడం భక్తుల పెద్ద సంఖ్యలో దేవస్థానానికి వచ్చే స్వామి అమ్మ వారి ఆశీస్సులు పొందడం ప్రతిరోజు నిత్య అన్న ప్రసాద వితరణ ద్వారా భక్తులకు ప్రజలకు అన్న ప్రసాదం ఉండడం చాలా శుభ పరిణామంగా భావిస్తూ పెద్ద సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడం జరిగినది మీరు కోరిన కోరికలు తీర్చే స్వామి అమ్మవారిని దర్శించి మీకు అనేక రకాలైన సమస్యలు బాధలను తొలగించుకోవా లని,అష్ట ఆయురారోగ్యాలు పొందాలని సుఖ సంతోషాలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పల్లెల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు శంకర్,విఆర్ఓ కృష్ణ, వెంకటేష్,తలారి రామ్ చరణ్ తేజ,సంజీవ రాయుడు, మురళి,శ్రావణి పాల్గొనడం జరిగినది.

## విశాఖలో వైసీపీ రిపేర్...

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్ర అంతటా ప్రభంజనం వీచినా, వైసీపీ విజయం కోసం పరితపిస్తున్న ఆ ప్రాంతం మరేదో కాదు..స్టీల్ సిటీ విశాఖనే. 2019 ఎన్నికల్లో రాష్ట్ర మంతటా ప్రభంజనం సృష్టించినా విశాఖ సిటీలో మాత్రం వైసీపీ అంతగా ప్రభావం చూపలేకపోయింది. విశాఖ నాలుగు దిక్కులూ సైకిల్ పార్టీకే జై కొట్టాయి. విశాఖ అర్బన్ లో వైసీపీ అంతగా ప్రభావం చూపించలేకపోయింది. 2021లో జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో కూడా వైసీపీ బొటా బొటీ మెజారిటీనే సాధించింది. 30కి పైగా కార్పొరేషన్ వార్డులను టీడీపీ గెలుచుకుంది.ఇక మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైసీపీ పూర్తిగా తుడుచుకుపెట్టుకుపోగా..టీడీపీ రాష్ట్రస్థాయిలో 90శాతం మెజార్టీలను సాధించి రికార్డు సృష్టించింది. విశాఖను రాజధాని చేస్తామని ఎన్నికల బరిలోకి దిగినా సరే జనం మాత్రం కూటమివైపే మొగ్గుచూపారు. ఇక్కడ విజయం కోసం వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా సరే అందని పార్టీకి అందని ద్రాక్ష మాదిరే అవుతోందే తప్ప సక్సెస్ కాలేకపోతోంది.విశాఖలో వైసీపీని గాడిలో పెట్టేందుకు పార్టీ అధిష్టానం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ గా తొలుత విజయసాయి రెడ్డిని?ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలు అప్పగించినా సేమ్ సీన్ రిపీట్ అయింది. దీంతో ఇప్పుడు లేటెస్ట్ గా రీజనల్ కో ఆర్డినేటర్ గా కాకినాడ జిల్లాకు చెందిన కురసాల కన్నబాబుకు బాధ్యతలు అప్పగించారు.ఉత్తరాంధ్రాతో పాటు విశాఖలో ఓసీ కాపులు ఎక్కువగా ఉన్నారన్న కారణంతో సామాజిక కోణంలో ఆయన నియామకం జరిగిందన్న చర్చ నడుస్తోంది. అయితే కురసాలకు తోడుగా బీసీ నేత ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ పొలిటీషియన్ కదిరి బాబూరావుని కూడా విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం పరిశీలకులుగా ఇటీవలే వైసీపీ అధిష్టానం నియమించింది.ఇలా పార్టీ కో ఆర్డినేటర్ లు, పరిశీలకులు, ఇన్ చార్జిలు సంగతి పక్కన పెడితే విశాఖ వైసీపీలో నాయకులకు కొదలేలేదు. అయితే వీరి మధ్య కో ఆర్డినేషన్ అంతగా లేదన్నట్లుగా జిల్లా రాజకీయాల్లో వార్తలు విన్పిస్తున్నాయి. విశాఖలో పార్టీని పటిష్టం చేయాల్సిన బాధ్యత కాకినాడకు చెందిన కురసాల కన్నబాబు ప్రకాశం జిల్లాకు చెందిన బాబూరావు వీరిద్దరిపై ఉంది.వీరిద్దరూ తొలుత జిల్లాలో ఉన్న సీనియర్లు, జూనియర్లే కాకుండా స్థానిక నాయకులు, స్థానికేతర నాయకులు ఇలా అందరినీ కలుపుకుని పోవాల్సిన అవసరం ఉందన్న వాదన విన్పిస్తోంది. సామాజికవర్గాలవారీగా ఈక్వేషన్లను సరిచూసుకుంటూ ముందుకు సాగాలి. వీటన్నింటి కంటే ముందుగా పార్టీ క్యాడర్ లో ఉన్న నిస్తేజాన్ని పోగొట్టి వారిలో ఉత్సాహాన్ని నింపేలా కార్యక్రమాలు చేపట్టాల్సిందేనని కొందరు కుండబద్దలు కొడుతున్నారు.వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖలో వైసీపీని బలోపేతం చేయకపోతే మరోసారి సేమ్ సీన్ రిపీట్ అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇందుకు అనేక రిపేర్లు చేయాల్సి ఉందంటున్నారు. మరి ఆ రిపేర్లకు పార్లమెంట్ పరిశీలకలుగా వచ్చిన బాబూరావు హ్యాండ్ ఎంతవరకూ కలసి వస్తుందో..ఆయన లక్కీ హ్యాండ్ అవుతారా లేదా అన్నది తొందర్లో చూడాల్సి ఉందని పార్టీలో చర్చ నడుస్తోంది.

## కుంకీ ఏనుగుల రాక

**రెండు దశాబ్దాల సమస్యకు పరిష్కారం**

**తిరుపతి :** ఆపరేషన్ కుంకీ ఏనుగులు పూర్తైంది. అడవి ఏనుగుల దాడులతో ఇబ్బందులు పడుతున్న ఏపీ రైతులకు ఇక ఊరట లభించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఫలించి.. కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. బెంగళూరులోని విధానసౌదలో జరిగిన కార్యక్రమంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పగించింది. వాస్తవానికి ఆరు కుంకీ ఏనుగులను అప్పగించాల్సి ఉన్నప్పటికీ.. రెండు ఏనుగుల ఆరోగ్య కారణాల రీత్యా తొలి విడతగా నాలుగు కుంకీ ఏనుగులను అప్పగించారు. మరో విడతలో మరో రెండు కుంకీ ఏనుగులను అప్పగించనున్నారు.కర్ణాటక ప్రభుత్వం దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే నాలుగు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించింది. వీటిని పలమనేరులోని ఎలిఫెంట్ హబ్‌కు తరలిస్తారు. కర్ణాటకకు చెందిన మావటీలు రెండు నెలలపాటు కుంకీ ఏనుగులతో ఉండి ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.కుంకీ అనేది పర్షియన్ పదం నుంచి వచ్చింది. కుమక్ అనే పర్షియన్ పదం నుంచి కుంకీ ఉద్భవించింది. కుమక్ అంటే పర్షియన్‌లో సాయం అని అర్థం. బెంగాల్ నుంచి తమిళనాడు వరకూ ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో కుంకీ ఏనుగుల వినియోగం ఎక్కువ.ఏపీలోని సరిహద్దు ప్రాంతాల్లో గజరాజుల సంచారం ఎక్కువ. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు వంటి జిల్లాలలో ఏనుగుల సంచారం అధికం. అడవి ఏనుగులు గుంపులు గుంపులుగా అడవిలో నుంచి వచ్చి పంట పొలాలపై పడి నష్టం కలిగించే ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి కొన్ని సందర్భాల్లో ఊర్లల్లోకి కూడా ప్రవేశించి దాడులు చేస్తున్న ఘటనలు అప్పుడప్పుడూ చోటుచేసుకుంటున్నాయి. గడిచిన 20 ఏళ్లుగా ఈ సమస్య ఏపీ సరిహద్దు ప్రాంతాల వాసులను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కుంకీ ఏనుగులను ఏపీకి అప్పగించేలా కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలించి కుంకీ ఏనుగులు ఏపీకి వస్తున్నాయి.అడవి ఏనుగులను అడ్డుకుని, తరిమికొట్టేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఎక్కడైనా అడవి ఏనుగుల గుంపు దాడికి దిగితే.. కుంకీ ఏనుగులను అక్కడ రంగంలోకి దింపుతారు. ఏనుగుల గుంపును అడ్డుకోవటంలో, వాటిని తరిమికొట్టడంలో కుంకీ ఏనుగులకు ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తారు. అలాగే గాయపడిన, లేదా అడవిలో ఎక్కడైనా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికి కూడా కుంకీ ఏనుగులను ఉపయోగిస్తారు. కుంకీ ఏనుగులుగా సాధారణంగా మగవాటినే ఎంపిక చేస్తారు. మగ ఏనుగులు మాత్రమే అడవిలో ఒంటరిగా తిరుగుతుంటాయి. అలాగే కుంకీ ఏనుగులుగా వ్యవహరించాలంటే బలంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి. భారీ వస్తువులను మోసే పనులకు, అటవీ ప్రాంతాలలో రవాణాకు వీటిని ఉపయోగిస్తారు.

## కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు మే 22 (ప్రజా జ్యోతి): గురువారం హనుమాన్ జన్మోత్సవంని పురస్కరించు కొని గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు గుంతకల్లు నియోజకవర్గం నందు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్రంలోని, గుంతకల్లు నియోజకవర్గం లోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండి రైతులకు పంటలు బాగా పండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ,మండల కూటమి నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రీ ఎక్లాంప్సియా దినోత్సవము.




**పోడూరు, మే 22,ప్రజాజ్యోతి న్యూస్. (రిపోర్టర్ కె కె ఆర్ వెంకట్ ).** ప్రపంచ ప్రీ ఎక్లాంప్సియా దినోత్సవములో భాగముగా పోడూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రము వద్ద గురువారం ర్యాలీ నిర్వహించారు . ఈసందర్భంగా వైద్యాధికారి డా. మణిత్యాగి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకొనాలని, ఆహారములో ఉప్పు లేకుండా చూసుకోవాలని, ప్రశాంత వాతావరణములో ఉండాలని గర్భిణీలకు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఎటువంటి ఇబ్బంది ఏర్పడినా వెంటనే 108 వాహనం లో పీహెచ్ కి రావాలనితెలిపారు. ఎక్లాంప్సియా అనేది గర్భం ఉన్నప్పుడు వచ్చే ఒక ప్రమాదకరమైన వైద్య పరిస్థితి. ఇది సాధారణంగా 20వ గర్భవారాల తర్వాత వచ్చే అవకాశం ఉన్నందున వైద్య పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్య, సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ , ఇతర మరమ్మత్తుల చేయుటకు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు నేడు శుక్రవారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగీశ్వర రావు తెలిపారు. మేరకు పొందూరు టౌన్ ఫీడర్ ,దేవర వలస ఫీడర్, ఇండస్ట్రియల్ ఫీడర్, కృష్ణాపురం ఫీడర్, సిరిపురం ఫీడర్, లో గల పొందూరు, పంచాయితీ, రాపాక పంచాయతీ, కొంచాడ పంచాయతీ, తండ్యం పంచాయితీ, మలకాం పంచాయతీ పరిధిలో గల తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాము 1 గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పేర్కొన్నారు. ఆయా గ్రామాల వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వ ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్‌గా పి. వెంకటపతి...



**ప్రజా జ్యోతి తుగ్గలి :** రాష్ట్ర ప్రభుత్వ ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ గా పి.వెంకటపతిని నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైజర్ కమిటీకి చైర్మన్ గా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, కౌన్సిల్ గా 6 మంది ఎమ్మెల్యేలు, మరో పదిమంది నాన్ ఆఫీసర్స్ ఉన్నారు.అందులో కెపి గుడిసెలుకు చెందిన వెంకటపతిని ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ గా ప్రభుత్వం నియమించింది.దీంతో చెన్నంపల్లి గ్రామ ప్రజలు, తదితరులు హర్షం ప్రకటించారు.

## గుత్తి పత్తికొండ ప్రధాన రహదారితుగ్గలిలో సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ ప్రారంభం




**ప్రజా జ్యోతి తుగ్గలి** గుత్తి పత్తికొండ ప్రధాన రహదారి ల మండల కేంద్రమైన తుగ్గలి కేజీబీవీ సమీపంలో సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీని యజమాని రంగా శాలివాహన గురువారము ప్రారంభించారు. సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ తయారు చేయడం జరుగుతుందన్నారు. బెంగళూరు నుండి మంత్రాలయం కు పోయే ప్రయాణికులు ఎక్కువగా సౌత్ ఇండియన్ కాఫీని అలవాటు చేసుకున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడ సౌత్ ఇండియన్ కాఫీ లేకపోవడంతో ప్రస్తుతం తుగ్గలి ప్రధాన రహదారి దగ్గర ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు, ప్రజలు సభ్యులు చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ ను రెన్యువల్ చేయాలి.....

### ఎన్.టి.ఎఫ్ జిల్లా ముఖ్య కార్యదర్శి మోటా సురేష్....



**ప్రజా జ్యోతి తుగ్గలి** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ( ఆర్డిటీ ) అనేది దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని విన్సెంట్ ఫెర్రర్ 1969 సంవత్సరంలో రూలర్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్థాపించి ఎస్సీ,ఎస్టీ పేద,వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి సేవలు అందిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయకపోవడం బాధాకరమని ఎన్.టి.ఎఫ్ జిల్లా ముఖ్య కార్యదర్శి మోటా సురేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మోటా సురేష్ విలేఖరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఆర్డిటి నేడు ప్రమాదంలో పడిందన్నారు.విద్య,వైద్యం,గృహ నిర్మాణాలు,వ్యవసాయం, క్రీడలు, ఉపాధి ఇలా అన్ని రంగాలల్లోనూ ఆదుకుంటోందన్నారు.అలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ నిలుపుదల చేయడంతో ఆ సేవలనీ ఆగిపోయే ప్రమాదం నెలకొందన్నారు.(ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్ ను పునరుద్ధించుకో పోవడంతో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ పై ఆధారపడిన ఎంతోమంది జీవితాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డిటి సేవలు పునరుద్ధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఆచంట ఎమ్మెల్యే పితాని పరామర్శ

### పోడూరులో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం



**పోడూరు, ప్రజాజ్యోతి(జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, మే - 22 :** పశ్చిమగోదావరి జిల్లా మండల కేంద్రమైన పోడూరులో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఆచంట ఎమ్మెల్యే, మాజీమంత్రి, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ పరామర్శించారు. పోడూరుకు చెందిన మాజీ సర్పంచ్ కుసుమే మోషేన్, టిడిపి సీనియర్ నాయకులు, రుద్రరాజు సుబ్బరాజు పశు వైద్యులు రాజనాల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఓదార్పులో భాగంగా ధైర్యం కలిగి ఉండాలని ఆయన హితవ్ పలికారు. ఆయన వెంట ఉప సర్పంచి శీలబోయిన జయరామకృష్ణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు,టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, పార్టీ సీనియర్ నాయకులు రుద్రరాజు వరహాలరాజు,కార్యదర్శి కుసుమే శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు దొమ్మేటి పురుషోత్తం, నాయకులు రుద్రరాజు భాను ప్రసాద్, సీనియర్ నాయకులు చిలుకూరి ప్రసాద్, తోలేటి వేణు, నాయకులు ఆనందరావు తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆంజనేయస్వామి 16వ తిరునాళ్ళ రథోత్సవం వైభవంగా నిర్వహణ






**ప్రజా జ్యోతి తుగ్గలి** కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, దేవనకొండ మండలం, పొట్లపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆంజనేయస్వామి 16వ వార్షిక రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవాన్ని రథోత్సవ కమిటీ సభ్యులు హనుమంతు నాయుడు, క్రాంతి నాయుడు, విక్రమ్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు, స్వామి భక్తుల కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపను అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామి పూజ, హోమం వంటి ధార్మిక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. అనంతరం భక్తి పరాయణ కార్యక్రమాలుగా పలకల కోలాటాలు, భజనలు, ప్రసాద వితరణ నిర్వహించబడ్డాయి. ఈ ఏడాది తిరునాళ్ల నిర్వహణకు 30 మంది గ్రామ పెద్ద ఆధ్వర్యంలో యువతతో కూడిన కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. వారి సహకారంతో రథోత్సవానికి రహదారి ఏర్పాట్లు, శుభ్రత, భద్రత తదితర పనులు సవ్యంగా జరిగాయి. గ్రామ సేవకు యువత ముందుకు రావడం ఎంతో హర్షణీయమైన విషయం అని నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవాన్ని సందర్శించిన ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల ఉత్సాహం, కమిటీ కృషి వల్ల ఈ వేడుక సఫలమయ్యింది అని తెలియజేశారు.

## ఏపీలో మరో గ్రీన్ ఫీల్డ్

**విశాఖపట్టణం :** విశాఖపట్నం నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. 85 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఈ రోడ్డు ఉండనుంది. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు అర్ధ చంద్రాకారంలో దీనిని నిర్మించాలని యోచిస్తున్నారు. దీనికి సంబంధించిన ప్రణాళికలను వీఎంఆర్డీఏ సిద్ధం చేస్తోంది. త్వరలోనే విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభం కానున్నాయి. విశాఖపట్నం నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతామన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో విశాఖపట్నం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోంది. పట్టణ రవాణా, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల ఏర్పాటు, గృహ నిర్మాణం వంటి రంగాలలో విశాఖపట్నంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతోంది. ఈ క్రమంలోనే విశాఖ నగరానికి మణిహారంగా నిలిచేలా సెమీ రింగ్‌రోడ్డు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఈ విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు తరహాలో విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మించనున్నట్లు నారాయణ వెల్లడించారు

## ఏపీలో ఉత్తరాంధ్రకు మరో కంపెనీ

### 10 వేల కోట్ల పెట్టుబడితోమరో భారీ పరిశ్రమ..




**శ్రీకాకుళం మే 22 ప్రజా జ్యోతి న్యూస్..** ఏపీకి మరో కొత్త పరిశ్రమ రాబోతోంది. శ్రీకాకుళం జిల్లా, మూలపేట పోర్టు సమీపంలో ఏడాదికి మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా తయారీ ప్లాంట్ ఏర్పాటుకానుంది. దీని ద్వారా 180 వేల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ కూడా ఉత్పత్తి అవుతుంది. అంతేకాదు సముద్రపు నీటిని మంచి నీరుగా మార్చే ప్లాంటును కూడా ఏర్పాటు చేస్తారు. వీటివల్ల వేల మందికి ఉపాధి దొరుకుతుంది.

## సిపిఎల్(చిత్తూరు ప్రీమియర్ లీగ్) సీజన్ వన్ జెర్సీ ఆవిష్కరణ




**మే 22,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** తిరుపతిలో ఐపిఎల్ తరహాలో చిత్తూరు ప్రీమియర్ లీగ్ (సిపిఎల్-1)నిర్వహించనున్నారు. ఐదు జట్లతో ప్రారంభం కానున్న ఈ టోర్నీలో రంజి ట్రోఫీ,స్టేట్ టోర్నీ,జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోనున్నారు. ఐపీఎల్ కు ఏమాత్రం తీసిపోకుండా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఇప్పటివరకు ఎప్పుడూ లేని విధంగా 6 కెమెరాస్ తో ప్రత్యక్ష ప్రసారం ఇవ్వనున్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ టోర్నీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ప్రారంభించనున్నారు.ఈ నేపద్యంలో ఒక ప్రైవేటు హోటల్ లో ఎడిఫై స్కూల్ అధినేత ,ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రణీత్ పెనుమాడు ఆటగాళ్లు ధరించే జెర్సీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణీత్ పెనుమాడు మాట్లాడుతూ ఆటగాళ్లు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఈ సి పి ఎల్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.అలాగే సిపిఎల్ ను నిర్వహిస్తున్న సిడిసిఏ (చిత్తూరు డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్)అధ్యక్షులు విజయ్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు బూటకపు ఎన్కౌంటర్ మీద సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించాలి: బి.సురేష్

**గుంతకల్లు మే 22 (ప్రజా జ్యోతి):** మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ను మరో 27 మంది ఆదివాసులను అత్యంత కిరాతకంగా బూటకపు ఎన్కౌంటర్ తో హత్యలు చేయడాని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ తీవ్రంగా ఖండించారు. సందర్భంగా సురేష్ మాట్లాడుతూ చత్తీస్గడ్ దండకారణ్యం లోని అబూజ్ మడ్ లో మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరా వు, కొంతమంది మావోయిస్టు లు సంచరిస్తున్నారు ని,కేంద్ర బలగాలకు సమాచారం ఉన్నదని కూబింగ్ చేస్తూ ఉంటే ఎదురు కాల్పుల్లో మావోయిస్టు నాయకులు, కార్యకర్తలు మరణించినారుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పచ్చి అబద్ధం,ఒరిస్సాలో అనారోగ్యంతో ఉన్న మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు ను అక్కడ పట్టుకొని వచ్చి కాల్చి చంపడం జరిగినది. ఆదివాసులు నివసిస్తున్న దండకారణ్యంలో అపార ఖనిజ నిక్షేపాలు ఉన్నాయి. వాటిని కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అప్పజెప్ప డానికి ఆపరేషన్ కగార్ ను ఏర్పాటు చేసి లక్షల మంది పారామిలిటీ దళాలతో కూబింగ్ ఆపరేషన్లను నిర్వహిస్తూ మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలు,ఆదివాసులను పట్టుకొని ఎన్కౌంటర్ల పేర్లతో హత్యలు చేస్తూ గిరిజనుల ప్రాంతాలలో రక్తపుటేరులను పారించి వారిని భయభ్రాంతు లకు గురి చేయడం జరుగు తున్నది.పహల్గంలో టూరిస్టు లు 26 మంది మరణించిన కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ తో కాల్పుల విరమణ ఒప్పందా న్ని చేసుకున్నది కానీ మావోయిస్టు పార్టీ తానే ముందుకొచ్చి కేంద్ర ప్రభుత్వం తో శాంతి చర్చలకు సిద్ధమని తెలుపుతూ ఉంటే వారి మీద తీవ్ర అణిచివేతను కొనసాగి స్తూ వారిని బూటకపు ఎన్కౌంటర్లతో హత్యలు చేయడం జరుగుతున్నది. మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవ రావు, మరో 27 మంది హత్యల మీద సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించాలి.మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను రద్దు పరచాలి,కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయి స్టు పార్టీతో శాంతి చర్చలను జరపాలి కోరారు.

## పాతపట్నం ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయాల కార్యదర్శిలతో సమావేశం.



**పాతపట్నం మే 22 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నాడు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వర్షాకాలం మొదలవుతున్నందున గ్రామాల్లో పారిశుధ్యం చేయాలని,దోమలు పెరగ కుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు మలేరియా అధికారీ ఎస్. శ్రీనివాస రావు, వై. కె. శ్రీనివాస రావు, సబ్ యూనిట్ అధికారి, కె. పూర్ణిమ మెడికల్ అధికారి, గంగువాడ, లింగ మూర్తి, ఎంపీహెచ్ఈఓ బైదలా పురం, బి.సింహ చలం, ఎం టి ఎస్, జి మల్లేశ్వర రావు హెల్త్ అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులు హాజరయ్యారు. మండలంలో అన్ని సచివాలయా ల్లో ప్రస్తుతం జరుగు తున్న సర్వేలు అన్ని కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.

# చిత్తూరు మినీ మహానాడు విజయవంతం





**మే 22,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి.., నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ఏపీ గ్రీన్ ఎనర్జిటిక్ గా రూపాంతరం చందనుందని వారు తెలియజేశారు. ఈ నెల 27 28 29 తేదీలలో కడప వేదికగా జరుగనున్న మహానాడు మహాసభల నేపథ్యంలో గురువారం చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంటు స్థాయి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు.., మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్.., మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యేలు ఏ.యస్.మనోహర్, గాంధీ, చిత్తూరు కార్పోరేషన్ మేయర్ కుమారి అముద, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్.., పార్టీ సీనియర్ నేతలు చంద్ర ప్రకాష్.., టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు, టీడీపీ అధికార ప్రతినిధులు సురేంద్ర కుమార్, సప్తగిరి ప్రసాద్, పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్.., తెలుగు దేశం పార్టీ పార్లమెంటు కమిటీ సభ్యులు.., చిత్తూరు పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శులు..,పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన మహానాడులో 27 ప్రతిపాదనలను తీర్మానించి, ఆమోదం తెలిపారు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఆమోదం పొందిన తీర్మానాలను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధిష్టానానికి, మహానాడు కమిటికీ పంపించనున్నట్లు పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ తెలియజేశారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని తామంతా బలపరచాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేని వైసిపి.., పనిచేసే ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని.., వైకాపా నాయకులు చేస్తున్న నిరాదరణ ఆరోపణలను తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి, తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత నివ్వడంతోపాటు వారి సేవలను గుర్తించి , గౌరవిస్తుందని చెప్పారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకొస్తున్న సంస్కరణలు భావితరాల భవిష్యత్తుకు గట్టి పునాదులేస్తాయనీ.., ఆంధ్రప్రదేశ్ రూపురేఖలను మారుస్తాయని తెలియజేశారు. ఆ దిశగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే రాష్ట్రానికి వేలకోట్ల పెట్టుబడును తెచ్చి, పరిశ్రమల కల్పనకు నడుం బిగించారని చెప్పారు. వీటన్నింటికీ ఇప్పుడే బీజం పడిందని, రెండేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. అంతేకాకుండా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదవుండదన్నారాయన. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా ఎంపీగా తాను, ఎమ్మెల్యేలు తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ.., ప్రజా సేవకు అంకితమయ్యామని చెప్పారు. చిత్తూరు పార్లమెంటు ప్రగతి విషయంలో తాను ఎప్పుడు రాజీ పడనని, కేంద్రం నుంచి రావలసిన నిధులను రాబట్టి.., చిత్తూరు పార్లమెంటు పురోభివృద్ధికి తోడ్పడుతానన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., సూపర్ సిక్స్ పథకాల ఫలాలను ప్రజలకు అందించాలని టిడిపి శ్రేణులకు సూచించారు. కడప వేదికగా జరుగుతున్న మహానాడును జయప్రదం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ మాట్లాడుతూ వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన మనుగుడు కోసమే కుట్రలు పన్నుతున్నారనీ..,ఎన్ని కుయుక్తులు పనినా.., ప్రజాదరణ పొందిన కూటమి ప్రభుత్వాన్ని ఏమీ చేయలేరన్నారు. నేరాలు ఘోరాలు చేసిన వైకాపాకు భవిష్యత్తు లేదన్నారు. ఎప్పుడూ అసత్య ఆరోపణలు చేసే రోజా గురించి మాట్లాడడం అనవసరమన్నారు. నవ్యాంధ్ర నిర్మాణం కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఎనలేదన్నారు. టిడిపి కుటుంబ సభ్యులంతా ఈ విషయాన్ని గ్రహించి, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి ,సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి తామంతా వెన్నుదన్నుగా నిలవాలని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి, మళ్లీ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తెలుగు తమ్ముళ్లంతా.. ఐక్యంగా పనిచేయాలని తెలియజేశారు ఆయన. అంతకుముందు టిడిపి పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మహానాడులో 27 ప్రతిపాదనలను సభ ముందుంచి, పార్టీ శ్రేణుల నుంచి ఆమోదం పొందారు.

# చెత్త నుంచి సంపద -ప్రతి పంచాయతీ బాధ్యత వహించాలి






జిల్లా కలెక్టర్ జె, వెంకట మురళి

**బాపట్ల, మే 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** గ్రామాల్లో పరిశుభ్రత కాపాడటం పంచాయతీ అధికారుల ముఖ్య బాధ్యత అని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పేర్కొన్నారు. గురువారం బాపట్లలోని సాయి రామ్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, పరిశుభ్రతపై సమీక్షా సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామాల్లో చెత్త దిబ్బలు, దుర్గంధం ఉండకూడదు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి. జూన్ 21వ తేదీ వరకు గడువు ఇస్తున్నాను. ఆ తర్వాత చెత్త కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు.ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేరు చేయాలని, గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పచ్చ బుట్టలో కుళ్లే చెత్త, ఎర్ర బుట్టలో మిగిలిన చెత్త వేసేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. చెత్త బుట్టలు లేనిపక్షంలో పంచాయతీలు వాటిని కొనుగోలు చేసి పంపిణీ చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తూ, మైక్రో ప్లాస్టిక్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించాలన్నారు. మురుగు నీటి కాల్వలు పూడికతీసి శుభ్రంగా ఉంచాలనీ, రిట్రో ఫిటింగ్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. తాగునీరు కలుషితమైతే ప్రజలు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించాలని, వర్మీ కంపోస్టు ఎరువును ఉత్పత్తి చేసి విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని 459 పంచాయతీల్లో 367కి చెత్త కేంద్రాలుండగా, మిగతావాటికి మౌలిక వసతుల లోపాలున్నాయని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,విడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, పిడి డ్వామ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు వీక్షణ సమావేశం ద్వారా జిల్లా అధికారులు, ఎంపీడీవోలు,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు

# అధికారంలో మొద్దు నిద్ర పోయి.. మైకుల ముందు మాటలా?

రూ 64 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ

పాలకొల్లు నియోజకవర్గంలో పది నెలల్లోనే రూ.70 కోట్ల పనులకు శ్రీకారం

వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదు


దమయపర్తి డ్రైన్ పనులు గాలికి వదిలేసిన వైసీపీ నాయకులు

కాలువల ప్రక్షాళన, కాలువ వెంబడి గ్రావెల్ రోడ్లు,కాంక్రీట్ గోడ నిర్మాణాలు, లాకుల షట్టర్లు మరమ్మతులు



**పాలకొల్లు, ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే - 22:** వైసిపి ఐదేళ్ల అధికార పాలనలో నాయకులు మొద్దు నిద్రపోయి.. తెల్ల చొక్కాలు వేసుకుని మైకుల ముందు మాట్లాడడం దెయ్యాలు వేదాలను వర్ణించినట్లు ఉందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లు పట్టణంలో 9.99 లక్షలతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ప్రాంతంలో ఓల్డ్ నెం.3 చానెల్ త్రవ్వకం, రూ. 4 లక్షలతో నాగరాజుపేట పూలపల్లి చానెల్ త్రవ్వ,రూ.16 లక్షలతో తిల్లపూడి రాపాక చానెల్ గ్రావెల్ రోడ్డు నిర్మాణం , రూ.38 లక్షలతో తిల్లపూడి రాపాక చానెల్ సి.సి.వాల్ నిర్మాణం పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్లలో పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని, ప్రజల అభివృద్ధిని గురించి పట్టించుకోని వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే తాను మంత్రిగా చేస్తున్న ఇరిగేషన్ శాఖ నుంచి రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు అవసరమైన ఏ ఒక్క పని నోచుకోలేదన్నారు. ప్రధానంగా గత టిడిపి ప్రభుత్వంలో 15 శాతం పనులు జరిగిన దమయిపర్తి ట్రైన్ పనులను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని నేడు మళ్ళీ రూ.14 కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాలువల వెంబడి పెద్దఎత్తున గ్రావెల్ రహదారులు, కాలవ త్రవ్వకం పనులు, కాలవ గట్ల వెంబడి కాంక్రీట్ గోడ నిర్మాణాలు, లాకులు షట్టర్స్ మరమ్మతులు వంటివి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి రామానాయుడుకు ప్రజలు రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి విజయభాస్కర్, దిండు లక్ష్మణ్, అంబటి శేషగిరి, ముద్దాడ ఆంజనేయులు, కామి శెట్టి అయ్యప్ప నాయుడు, నీలం నారాయణమూర్తి, బోడపాటి కాశీ విశ్వనాథం, నడపన జగపతిరావు బొబ్బనపల్లి రంగారావు, జేఎస్పీ ఎంపీటీసీ దిడ్ల రామాంజనేయులు, అంగర చిన్న, పాములు రజని కుమార్, అందుకోటి వీరభద్రం, వడ్డేగని, కోటిపల్లి చిన్నబాబు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దల్.



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** శృంగవరపుకోట మండలం సీతంపేట గ్రామంలో హనుమాన్ జయంతి 22,5,2025.మంగళవారంఘనంగా నిర్వహించ నున్న ట్టు హనుమాన్ యూత్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా స్వామివారి జయంతి సందర్భంగా మధ్యాహ్నంమజ్జిగను భక్తులకి పంచిపెట్టారు. సాయంకాలం భక్తులు పాల్గొని భజన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతా బలగాలు పోలీసులు: ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పితాని, ఎస్పీ నాయిం అస్మి

పోలీసులు సేవలు కొనియాడదిగినవి

శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల కృషి ఎనలేనిది

సమాజ శాంతి కోసం ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలి






**పెనుమంట్ర, ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ మే - 22 :** ప్రజల భద్రతా బలగాలు పోలీసులని, వారి సేవలు కొనియాడదగినవని ఆచంట ఎమ్మెల్యే,మాజీ మంత్రి, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్రలో గురువారం పోలీస్ స్టేషన్ భవనాన్ని ఆయన జిల్లా ఎస్పీ నాయిం ఆస్మితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ శాంతి భద్రతలను పోలీసులు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. సమయాసమ్యాలపై ధ్యాస లేకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ప్రజల రక్షణలో భటులవలె పనిచేస్తున్న పోలీసుల సేవలు ప్రశంసనీయమన్నారు. సమాజ శాంతి కోసం, అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాల నియంత్రణకు ప్రతి పౌరుడు పోలీసులకు అనునిత్యం సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీలను ఆయన శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నయిం అస్మి మాట్లాడుతూ పెనుమంట్ర పోలీస్ స్టేషన్ నూతన భవనం ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణి, స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపురం డీఎస్పీ శ్రీవేద, పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్, పెనుమంట్ర ఎస్సై స్వామి, పెనుగొండ ఎస్సై గంగాధర్, ఆచంట ఎస్సై వెంకటరమణ పాల్గొన్నారు.

## జూన్ ఒకటి నుండి పిడిఎస్ సరుకుల పంపిణీ...

మన రేషన్ - మన షాపు ద్వారా బాపట్ల కలెక్టర్...





**బాపట్ల మే 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పిడిఎస్ సరుకుల పంపిణీకి ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. గురువారం బాపట్ల కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో జిల్లా రేషన్ డీలర్ల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. 2022లో ప్రవేశపెట్టిన మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ల (ఎండియు) ద్వారా సరుకుల పంపిణీ పద్ధతిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, జూన్ 1వ తేదీ నుండి 'ఎఫ్.పి షాపుల' ద్వారా సరుకుల పంపిణీ చేపట్టనున్నట్టు వెల్లడించారు.మన రేషన్ - మన షాపు" అనే నినాదంతో ప్రతి షాపులో పెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. షాపులు పరిశుభ్రంగా ఉండాలని, ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంచాలని చెప్పారు.65 ఏళ్లు పైబడిన వారు, వికలాంగులకు జూన్ 1 నుండి 5 తేదీల మధ్య ఇంటికే సరుకులు అందజేయాలని సూచించారు. రేట్లు, తూకాలు, కొలతల వివరాలను బోర్డులపై ప్రదర్శించాలన్నారు. షాపులకు లైసెన్సులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక వ్యక్తికి ఒక్క షాపు మాత్రమే ఉండాలని, ఇన్చార్జీలను తొలగించి షాపులను వీఆర్వో, వీఆర్ఏ, ఎస్హెచ్జీ గ్రూపులకు అప్పగించాలన్నారు. షాపుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.సరుకుల నిల్వ వివరాలు ఖచ్చితంగా పాటించాలని, అవకతవకలకు పాల్పడిన వారిని ఉపేక్షించమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించే వారికి ప్రోత్సాహం కల్పించబడుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి లవన్న, మేనేజర్ శ్రీనివాసరావు, రెవిన్యూ అధికారులు రామలక్ష్మి, చంద్రశేఖర్, రేషన్ డీలర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# గులాబీకి స్వామి భక్తి.. ఆ ఐపీఎస్‌లపై చర్చ

**వరంగల్ :** ఓరుగల్లు వేదికగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందన్న టాక్ హస్తం పార్టీనేతల్లో విన్పిస్తోంది. అంచనాలకు మించి వచ్చిన జనం ఒక వైపు, సభ నిర్వహణ తీరు ప్రజా వ్యతిరేకతకు అద్దంపట్టే కాషన్ అని ఇంటలిజెన్స్ వర్గాలు ఇచ్చిన నివేదిక మరో వైపు ప్రభుత్వాన్ని అంతర్మథనంలో పడేసిందట.హస్తినలోని టెన్ జన్ పథ్ లో దీనిపైనే హాట్ హాట్ గా చర్చ జరుగుతోందట. వేగులు వెంట వెంటనే తెలంగాణ ఇన్ ఫోని రాహుల్ గాంధీ చెవిలో వేస్తున్నారట. దీంతో పార్టీ హైకమాండ్ ఒక్కసారిగా అలర్ట్ అయి గ్రౌండ్ రియాల్టీని తెలుసుకునేందుకు ఇంచార్జ్ లను రంగంలోకి దించిందట. ఇంకేముంది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంతో పార్టీతో పాటు అన్ని సోర్స్ లు యాక్టివ్ అయి పోస్టు మార్టంలో పడ్డాయట.ఇందులో ఆసక్తికరంగా ఓ పోలీస్ అధికారి ఓవర్ యాక్షన్ తెరపైకి రావడంతో సర్కార్ వెంటనే రియాక్ట్ అయి రంగంలోకి దిగింది. ఔత్సాహిక అధికారులకు సడెన్ సర్ ప్రైజ్ లను గిఫ్ట్ గా ఇస్తోంది. గులాబీ రజతోత్సవ సభ అనుమతి వ్యవహారంలో సదరు అధికారి మౌఖిక ఆదేశం, గ్రీన్ సిగ్నల్ వల్లనే బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరించిందని భావించిన కాంగ్రెస్ అగ్గిమీద గుగ్గిలమవుతోంది. అందుకు ప్రస్తుతం పోలీస్ శాఖలో జరుగుతున్న పరిణామాలే అద్దం పడుతున్నాయన్న టాక్ విన్పిస్తోంది.సభా ప్రాంగణంలో జరిగిన పూడ్చివేతలు, భారీ ఎత్తున మొరం తవ్వకాలపై అధికార పార్టీ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యక్ష పోరాటానికే దిగారు. సహజ సిద్ధమైన పెద్దవాగు, దేవాదుల కాల్వల పూడ్చివేత, పొలాల్లో జరిగిన హద్దురాళ్ల తొలగింపుపై తీవ్రంగా స్పందించిన అధికార పార్టీ..హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య సహా ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసింది. 1500 ఎకరాల పంట పొలాల్లో నిర్వహించే సభ నిర్వహణ విషయంలో ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖల ప్రమేయం లేకుండానే ఓ అధికారి ఓవర్ యాక్షన్ మూలంగా



జరగాల్సిన తతంగం అంతా జరిగిపోయిందని ప్రభుత్వం ఓ నిర్ధారణకు వచ్చిందట.గులాబీ సభపట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన ఆ అధికారి అలా ఎందుకు చేశారన్న దానిపై ప్రభుత్వం కూపీ లాగిందట. అయిత తన చిరకాల వాంఛ నెరవేర్చిన మాజీల పట్ల స్వామి భక్తి చాటుకున్నారనే విషయం ప్రభుత్వానికి చాలా ఆలస్యంగా బోధ పడిందట. అందుకే బిఆర్ఎస్ మాజీలకు పరోక్ష సహాకారం అందించారని ఇంటలిజెన్స్ నివేదిక బయటపెట్టింది. దీంతో స్వామిభక్తి చాటుకున్న సదరు అధికారికి సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చిందనే చర్చ జరుగుతోంది.సదరు సార్వుడు ట్రాక్ రికార్డు చూసిన ప్రభుత్వం సరైన సీట్లో కూర్చోబెట్టి సెటిల్ చేయాలనుకుందట. అందుకే ఏ శాఖ పేరు చెబితే హైదరాబాద్ లో రాజకీయ పక్షాలు ఒంటికాలిపై లేస్తున్నాయో అదేశాఖ కుర్చీలో సైలెంట్ గా కూర్చో బెట్టారట. ఆ అధికారికి అది తగిన పోస్టింగే అంటూ అటు పోలీస్ శాఖలోనూ, ఇటు ప్రజా ప్రతినిధుల్లోనూ చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంలో డబుల్ గేమ్ ఆడిన అధికారులందరికి ట్రాన్స్ ఫర్స్ గిఫ్ట్ ను సర్కార్ సైలెంట్ గా చేరవేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. సార్ చేసిన స్వామి భక్తి అన్ని శాఖల బాస్ ల సీట్ల కిందకు నీళ్లు తెస్తోందట. దీంతో ఆయా అధికారుల కాళ్ల కింద భూమి కదులుతోందనే ప్రచారం జరుగుతోంది. అలా ఒక్కో ట్రాన్స్ ఫర్ చాలా సైలెంట్ గా జరిగిపోతోందట. ఏ క్షణంలో ఎవరికి సర్కార్ నుంచి రిటన్ గిఫ్ట్ వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందట.మొత్తానికి ఒకే ఒక్కడు చేసిన స్వామిభక్తి పని?డిపార్ట్ మెంట్ మొత్తాన్ని షేక్ చేస్తోందట. మరోసారి ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే దాని రిజల్ట్ ఇలా ఉంటుందనే రేంజ్ లో సర్కార్ చాలా వ్యూహాత్మకంగా పావులు కదిపిందన్న చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది.

# పెరగనున్న భూముల ధరలు

**హైదరాబాద్ :** తెలంగాణలో రియల్ ఎస్టేట్ వృద్ధితో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం తక్కువ విలువలు ఉండటంతో సర్కార్ ఆదాయానికి గండి పడుతోంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి, ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ దీనిపై చర్చించింది. ప్రైవేట్ ఏజెన్సీ నివేదిక ఆధారంగా, పెంపు శాస్త్రీయంగా ఉండాలని సూచించారు. త్వరలోనే పెంపుపై తుది నిర్ణయం వెలువడనుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయితే మారు మూల పల్లెల్లోనూ ఎకరం లక్షల్లో పలుకుతుండగా.. ప్రభుత్వ రికార్డుల్లోని వాటి విలువలు తక్కువగా ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ వాల్యూ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది.ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన వనరుల సమీకరణ సమావేశంలో భూముల విలువ పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. దీనితో రాష్ట్ర స్థాయిలో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ సమావేశమై ఈ అంశంపై చర్చించింది. గతంలోనే ఒక ప్రైవేట్ ఏజెన్సీతో భూముల విలువ పెంపుపై అధ్యయనం చేయించిన ప్రభుత్వం, ఆ నివేదిక ఆధారంగా ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖకు సూచించింది. పలు దఫాలు సమావేశమైన అధికారులు తమ అభిప్రాయాలను



ప్రభుత్వానికి నివేదించారు. రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వస్తున్న ఈ విలువ పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. తాజాగా నివేదిక ఇవ్వాలని కోరడంతో పెంపు ఖాయమనే చర్చ జరుగుతోంది.రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ చైర్మన్‌గా, జాయింట్ ఐజీ కన్వీనర్‌గా వ్యవహరించే లో సీసీఎల్ఏ కార్యదర్శి, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ భూముల మార్కెట్ విలువలను సమీక్షించి, అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. మంగళవారం రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో సీవీఏసీ సమావేశమై మార్కెట్ విలువలపై చర్చించింది. త్వరలో మరోసారి సమావేశమై పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. భూముల విలువలను ఎంత పెంచాలనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలని, అయితే ఈ పెంపు శాస్త్రీయంగా ఉండాలని థర్డ్ పార్టీ ఏజెన్సీ తన నివేదికలో పేర్కొంది.అధికారులు తయారు చేసిన నివేదిక శాస్త్రీయంగా ఉందా, భూముల వాస్తవ ధరలకు, పుస్తక విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఎంత, దానిని సవరించాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, శాస్త్రీయంగా పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై ఏజెన్సీ తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఈ నిర్ణయం ప్రభుత్వానికి అదనపు ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా.. భూముల మార్కెట్ విలువలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తీసుకురావడంలో సహాయపడతాయని అధికారులు భావిస్తున్నారు.

# 25 మెట్రిక్ టన్నుల పండ్లు తిరస్కరణకు రీజనేంటీ

**ముంబై:** భారత మామిడిని అగ్రరాజ్యం అమెరికా తిరస్కరించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా నిర్ణయం వల్ల మన రైతులు భారీగా నష్టపోవాల్సి వచ్చింది. ఏకంగా 15 మామిడి షిప్ మెంట్లను తిరస్కరించడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసలు అమెరికా ఇలా ఎందుకు చేసింది? తప్పు ఎవరిది? అనేది హాట్ టాపిక్ గా మారింది. కాగా, అమెరికన్ ఇన్ స్పెక్టర్లు ప్రామాణిక తనిఖీ ప్రోటోకాల్‌ను పాటించడంలో విఫలమయ్యారని భారత్ ఆరోపించింది. ఈ విధానపరమైన లోపం వల్ల ఎగుమతిదా రులు మామిడి సరుకును అక్కడే ధ్వంసం చేయాల్సి వచ్చిందని, గణనీయమైన ఆర్థిక నష్టం కలిగిందని వాపోయింది.మామిడి పండ్లు త్వరగా పాడైపోయే స్వభావం, తిరిగి పంపే రవాణ ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల? అమెరికాలో తిరస్కరించబడిన పండ్లను అక్కడే నాశనం చేయాలని ఎగుమతిదారులు నిర్ణయించారు. ఫలితంగా రూ.4 కోట్లు నష్టం వాటిల్లిందని అంచనా. ముంబైలో మామిడి ఎగుమతులకు కీలకమైన ఇర్రేడియేషన్ సౌకర్యాలలో ఒకటైన మహారాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు దీనిపై స్పందించింది. "అమెరికా ఇన్ స్పెక్టర్లు తొందరపడ్డారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత ఏజెన్సీలతో ఈ విషయాన్ని చర్చించలేదు. అమెరికాలోని వారి సీనియర్ కార్యాలయాలకు నేరుగా నివేదించారు. ఫలితంగా 15 షిప్ మెంట్ల మామిడి పండ్లు తిరస్కరించబడ్డాయి" అని తెలిపింది.తిరస్కరించబడిన కన్ సైన్‌మెంట్లలో 10 మంది ఎగుమతిదారుల పంపిన 25 మెట్రిక్ టన్నుల మామిడి పండ్లు ఉన్నాయి. మే 8, 9 తేదీలలో సౌకర్యం వద్ద ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ప్రకారం, అమెరికాకి మామిడి ఎగుమతికి అవసరమైన క్లియరెన్స్ డాక్యుమెంట్, ఖఖఖ203 జారీ చేయడానికి ముందు ఇన్ స్పెక్టర్లు తమను సంప్రదించి ఉంటే ఈ సమస్య పరిష్కారం అయ్యేదని అభిప్రాయపడింది. లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా అమెరికాలోని ప్రధాన ఎంట్రీ పాయింట్ల వద్ద ఎగుమతులు నిలిచిపోయాయి. ఆ పండ్లు ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ఇర్రేడియషన్ అంటే.. తెగులు నిర్మూలన ప్రక్రియ. ముంబైలోని జూఆం నియమించిన ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగిందని వివరించారు. ఇర్రేడియేషన్ ఎక్స్‌పోజర్ స్థాయిలను ట్రాక్ చేయడానికి ఉపయోగించే డోసిమీటర్ రీడింగ్‌లను తనిఖీ ప్రక్రియలో ఫెసిలిటీ సిబ్బంది సరిగ్గా నమోదు చేయలేదని తెలుస్తోంది. తాత్కాలికంగా ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, ముంబై ఇర్రేడియేషన్ ఫెసిలిటీలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. మే 11 నుంచి 18 మధ్య, ముంబై ఫెసిలిటీ నుండి మామిడి ఎగుమతులు తిరిగి పుంజుకున్నాయి. 53,072 బాక్స్‌లు ? 185.75 మెట్రిక్ టన్నులకు సమానం. 39 కన్ సైన్‌మెంట్‌లలో అమెరికాకు రవాణ చేయబడ్డాయని ఓాంఓః నివేదించింది.భారత్ ప్రస్తుతం అమెరికాకు మామిడి పండ్లను ఎగుమతి చేయడానికి 3 యుఎస్‌డిఎ-ఆమోదించిన ఇర్రేడియేషన్ ఫెసిలిటీలను ఉపయోగిస్తోంది. అవి ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్‌లో ఉన్నాయి.ఇటీవలి ఎదురుదెబ్బ తగిలినా.. అమెరికాకు భారత మామిడి ఎగుమతులు వేగంగా జరుగుతున్నాయి. ఈజ24లో ఎగుమతి విలువ 130 శాతం పెరిగి 10 మిలియన్ డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇది 4.36 మిలియన్ డాలర్లు. అల్ఫోన్సో, కేసర్, బంగనపల్లి, హిమాయత్ వంటి మామిడి రకాలు ఇప్పటికే అమెరికాలో మార్కెట్ యాక్సెస్‌ను పొందాయి.

## మత్తు వ్యసనాలకు ఇక చెక్...

బాపట్లలో ఉద్యమం ప్రారంభం...
జిల్లా కలెక్టర్...



**బాపట్ల, మే 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు అధికారులు కంకణబద్ధులై పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి మాదకద్రవ్య నిర్మూలన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా రూపొందించిన గోడపత్రాలు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. బాపట్లను మత్తు రహిత జిల్లాగా తీర్చిదిద్దడం మన లక్ష్యం. గంజాయి ఉత్పత్తి, రవాణా, నిల్వ, విక్రయం చట్టరీత్యా నేరం. ఎవరికైనా సమాచారం ఉంటే 1972 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వండి. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం" అని కలెక్టర్ హెచ్చరించారు.విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు అన్ని కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఇంటికి కరపత్రాలు అందించాలని అధికారులను ఆదేశించారు. నార్కోటిక్, ఈగిల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు సమర్థంగా దాడులు జరపాలని చెప్పారు. డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా మత్తు వ్యసన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ల ఈ సమావేశంలో అదనపు ఎస్పీ విఠలేశ్వర్, విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం

**నిజామాబాద్ :** డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. ఈ కోర్సు పూర్తి చేసిన వారు తక్కువగా ఉండటం, సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టు లు ఎక్కువగా ఉండటంతో ఎక్కువ మంది అభ్యర్థులు అటువైపుగా ఆసక్తి చూపుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను 70% ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయ డం, 30% మాత్రమే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయడంతో ప్రతీ డీఎస్సీలోనూ ఎస్జీటీ ఖాళీలు ఎక్కువ గా ఉంటున్నాయి.తాజాగా 2024లో ప్రభుత్వం 11వేలకు పైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేయగా, అందులో 7 వేలకు పైగా ఎస్జీటీ పోస్టులే ఉండ టం గమనార్హం. ఈ నేపథ్యంలో డీఈడీ కోర్సుకు డిమాండ్ పెరిగింది. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీఎడ్) కోర్సుల్లో అడ్మిషన్లకు నిర్వహించే డీఈఈసెట్ పరీక్ష ఈ నెల 25న జరగనుంది.ఈ అర్హత పరీక్షకు ఈ ఏడాది ఏకంగా 43,616 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. 2024లో 17,656 దరఖాస్తులు రా గా, 2023లో మరీ తక్కువగా 6,486 దరఖాస్తులే వచ్చా యి. కానీ 2024లో అత్యధిక మంది చిన్న వయసులో టీచర్ ఉద్యోగాలు సాధించడంతో ఈసారి అభ్యర్థుల నుంచి భారీ స్థాయిలో అర్జీలు వచ్చాయి. ఒకప్పుడు డీఈడీ కోర్సుకు ఫుల్ డిమాండ్ ఉండేది.2012 సమయంలోనే మేనేజ్‌మెంట్ సీటు ధర రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలికేది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమ రీ తరగతులకు బోధించాలంటే డీఎడ్ చేసి ఉండాల్సిందే. ఆపై తరగతులకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు బీఎడ్ అర్హత ఉండాలి. కానీ, 2018లో ఎస్జీటీ పోస్టులకు డీఎడ్‌తోపాటు, బీఎడ్ అభ్యర్థులూ అర్హులేన ని జాతీయ ఉపాధ్యాయ మండలి ఆదేశాలు జారీ చేసింది.దీనికి తోడు డీఎస్సీ నోటిఫికేషన్లు రాకపోవడంతో డీఈడ్‌కు డిమాండ్ తగ్గింది. అయితే ఎస్జీటీ పోస్టులకు కేవలం డీఎడ్ అభ్యర్థులే అర్హులంటూ 2023లో సుప్రీంకోర్టు తీర్పునివ్వడం, గతేడాది నిర్వహించిన డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులే ఎక్కువగా ఉండటం, ఒక్కో పోస్టుకు పోటీ పడుతున్న వారి సంఖ్య సైతం తక్కువగా ఉండటంతో ఈసారి ఈ కోర్సుకు మళ్లీ డిమాండ్ పెరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులతో వేసిన డీఎస్సీలో దాదాపు ఏడు వేల వరకు ఎస్జీటీ పోస్టులుంటే వాటికి పోటీ పడింది 60 వేల మంది అభ్యర్థులే. మొన్నటి డీఎస్సీలో దాదాపు 30 జిల్లాల్లో వందకు పైగా ఎస్జీటీ ఖాళీలున్నాయి. అదే ఎస్ఏ పోస్టులు మాత్రం సింగిల్ డిజిట్‌లోనే ఉన్నాయి. క్యాటగిరీ వారీగా వచ్చేసరికి ఎస్జీటీ పోస్టులకు ఒక్క పోస్టుకు నలుగురు, ఐదుగురు మా త్రమే పోటీ ఉండేది.కానీ, ఎస్ఏ పోస్టులకు మాత్రం అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుంది. కొన్ని జిల్లాల్లో క్యాటగిరీల్లో ఎస్ఏ పోస్టులే లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో డీఈఈసెట్ ఎంట్రెన్స్ రాసి డీఎడ్ చేసిఉంటే ఎస్జీటీ ఉద్యోగాన్ని సాధించవచ్చన్న ఆలోచనలో అభ్యర్థులున్నారు. అంతేకాకుండా బీఎడ్ చేసిన ఉన్నవారు కూడా ఈసారి డీఈఈసెట్‌కు దరఖాస్తు చేసుకోవటం గమనార్హం.బీఎడ్ చేసి ఎస్ఏ పోస్టు కొట్టడం కంటే, డీఎడ్ చేసి ఎస్జీటీ కొలువు సాధించడం సులువని అభ్యర్థులు భావిస్తున్నారు. ఈక్రమంలోనే ఈసారి భారీగా దరఖాస్తు లు చేశారు. డీఎడ్‌కు గత కొంతకాలంగా డిమాండ్ పడిపోవడంతో రాష్ట్రంలోని పలు ప్రైవేట్ డీఎడ్ కాలేజీలు మూత బడ్డాయి.ఒకప్పుడు 220 డీఎడ్ కాలేజీలుంటే ప్రస్తుతం వాటి సంఖ్య 80కి తగ్గింది. గతంలో దాదాపు 11,500 వర కు సీట్లు అందుబాటులో ఉండగా, ఇప్పుడు 4 వేలకు పడిపోయింది. డీఎడ్‌కు మళ్లీ పూర్వవైభవం రావటంతో కాలే జీల యాజమాన్యాలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

## ఫోన్ రికవరీలో టాప్

**హైదరాబాద్ :** గతంలో ఫోన్లు చోరీకి గురైతే అంతే సంగతి. వాటి గురించి మరిచిపోవాల్సి వచ్చేది. కానీ గత కొంతకాలం నుంచి ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. చోరీకి గురైన సెల్‌ఫోన్లను అధికారులు రికవరీ చేస్తున్నారు. చోరీ అయిన మొబైల్స్ రికవరీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని సీఐడీ డైరెక్టర్ జనరల్ శిఖాగోయల్ వెల్లడించారు. ఈ నెల 19 వరకు 78,114 ఫోన్లను అధికారులు రికవరీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11,879 మొబైల్స్ తొలి స్థానంలో నిలవగా, 10,385 ఫోన్లతో సైబరాబాద్ కమిషనరేట్, 8,681 సెల్‌ఫోన్ల రికవరీతో రాచకొండ కమిషనరేట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. దేశంలో సెల్‌ఫోన్ల చోరీ సంబంధించి కేంద్ర ప్రభుత్వం పోర్టర్ ఏర్పాటు చేసింది. 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్)' పేరుతో కేంద్ర టెలికం మంత్రిత్వశాఖ ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసుశాఖకు, సైబర్ శాఖలకు లింక్ చేశారు. సెల్‌ఫోన్ చోరీకి గురైతే బాధితుడు ఆన్‌లైన్లోగానీ, పోలీస్‌స్టేషన్లో గానీ ఫిర్యాదు చేస్తే ఆ మొబైల్ ఐఎంఈఐ (ఎఓఇఎ) నంబర్ ద్వారా ట్రేస్ చేస్తున్నారు. అలా ట్రాక్ చేసిన సెల్ఫోన్లు లోకేష్ ఆధారంగా రికవరీ చేస్తున్నారు. అలా రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఓ కార్యక్రమం నిర్వహించి వాటి సంబంధిత యజమానులకు పోలీసులు అందిస్తున్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు వెబ్‌సైట్లో ఫిర్యాదు చేయవచ్చు అని శిఖాగోయల్ తెలిపారు.

## సిరాజ్ ఖాతాకు నిధులెలా వస్తున్నాయి..

**హైదరాబాద్ :** పేలుళ్ల కుట్రను భగ్నం చేసిన పోలీసులు విజయనగరానికి చెందిని సిరాజ్ ను, హైదరాబాద్ కు చెందిన సమీర్ ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. సిరాజ్ బ్యాంకు ఖాతాలో నలభై లక్షల రూపాయలకు పైగానే ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. అయితే ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై పోలీసు అధికారులు ఆరా తీస్తున్నారు. సిరాజ్ సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులతో పాటు ఎన్ఐఏ అధికారులు కూడా ఈ డబ్బు సిరాజ్ కు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై పోలీసులు విచారణ ప్రారంభించారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.సిరాజ్ ఆర్థిక లావాదేవీలపై నిఘా ఉంచిన ఎన్ఐఏ అధికారులు, పోలీసులు ఇంత డబ్బును సిరాజ్ ఎక్కడి నుంచి తెచ్చారని, అందులోనూ జాతీయ బ్యాంకుల్లో కూడా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో వేయడానికి కారణాలపై కూడా ఆరా తీస్తున్నారు







Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com